ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 31, మే 2024 16 పేజీలు


# విత్తనాల కోసం ఆందోళన అవసరం లేదు

- కావాల్సిన స్టాక్ అందుబాటులో ఉంది
- రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు
- రైతులు రెండు మూడు రకాల విత్తనాలు వేసుకోవాలి
- 5.60లక్షల పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

**విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

ఖమ్మం ప్రభాతవార్త: ఖరీప్ వానాకాలం సీజన్‌లో రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని,



2వ పేజీలో...



# వారిని చేర్చుకోవద్దు..

## మంత్రి తుమ్మలకు కాంగ్రెస్ క్యాడర్ వినతి

- బీఆర్ఎస్‌కు నో చాన్స్‌అంటున్న మంత్రి తుమ్మల
- అపర చాణుక్యుడు తుమ్మల
- క్యాడర్ ఆలోచనలకు అనుగుణంగానే చేరికలు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : అధికారాన్ని అడ్డుపెట్టుకుని అహంకారంతో విర్రవీగి సొంతపార్టీ ప్రజా ప్రతినిధులపైనే తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు చేయించి బద్నాం చేసి అధికారం కోల్పోవడంతో మళ్లీ కాంగ్రెస్‌లోకి వస్తామంటున్న కొందరు బీఆర్ఎస్ నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ చేర్చుకునేది లేదని మంత్రి తుమ్మల స్పష్టం చేస్తున్నారు. ఒక వేళ ఎవరినైనా తీసుకోవాల్సి వస్తే ఆ నియోజకవర్గ, మండల గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకుల అనుమతితోనే కాంగ్రెస్‌లోకి తీసుకోవాలన్న కఠిన నిబంధన విధించారు. ప్రధానంగా ఖమ్మం, పాలేరు, వైరా, కొత్తగూడెం, పినపాక సత్తుపల్లి తదితర నియోజకవర్గాల్లో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అందినకాడికి దండుకున్న బీఆర్ఎస్ నాయకులను పార్టీలోకి చేర్చుకోవద్దని తుమ్మల పక్కా ప్రణాళిక అమలు చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది.

**నాడు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దళితబంధు, రైతుబంధు, సహా వివిధ సంక్షేమ పథకాల్లో డబ్బులు దండుకున్న కొంతమంది నాయకుల పేర్లు ప్రచారంలో ఉండటంతో అలాంటి వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి అవకాశంలేదని కాంగ్రెస్ స్పష్టం చేస్తోంది. ఒక వేళ తప్పనిసరి పరిస్థితుల్లో ఎవరినైనా పార్టీలోకి తీసుకోవాల్సి వస్తే స్థానిక కాంగ్రెస్ క్యాడర్ అనుమతి తప్పనిసరి అని అంటున్నారు.**

**– అవినీతి మరకలు ఉంటే నో చాన్స్ –**

ప్రస్తుతం ఖమ్మం ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ఒక సమగ్రమైన ప్రణాళికతో ముందడుగు వేస్తోంది. అందులో ప్రధానంగా వివిధ నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ నాయకులు అవినీతి మరకలు ఉంటే తీసుకునేందుకు ససేమిరా అంటున్నారు. పాలేరులో మట్టి మాఫియా, రియల్ ఎస్టేట్ పేరుతో దందాలు చేసి పార్టీని అడ్డుపెట్టుకుని అక్రమ సంపాదనకు పాల్పడిన వారికి వైరాలో దళితబంధు పథకంలో లబ్దిదారులను కొల్లగొట్టిన నాయకులు, కొత్తగూడెం, పినపాక తదితర నియోజకవర్గాల్లో ఇసుక ర్యాంపుల పేరుతో కోట్లాది రూపాయలు దండుకున్న నాయకులు, మైనింగ్ మాఫియా నడిపిన వారు, దళారులుగా మారిన మరి కొందరు నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలోకి చేర్చుకోవద్దని

2వ పేజీలో...

# కొనసాగుతున్న సీబీసీఐడీ విచారణ

- బయటపడనున్న 'మెడికల్' భాగోతం
- భయాందోళనతో అధికారులు, కార్మిక సంఘాల నేతలు

2వ పేజీలో...



# పల్లె పాడుబడిపోతున్నది

**గ్రామ పంచాయతీల్లో పాలన అస్తవ్యస్తం**

**నిధుల లేమితో పొంగుతున్న డ్రెయిన్లు**

**ఎక్కడి చెత్త అక్కడే**

**ఏళ్ళతరబడి మంజూరు కాని బిల్లులు**

**జనరల్ ఫండ్ ఇచ్చేదెప్పుడు**

**అప్పులపాలైపోతున్న సిబ్బంది**

**పట్టించుకున్న దిక్కులేదు**

అశ్వారావుపేట-ప్రభాతవార్త : నిధుల లేమితో గ్రామ పంచాయతీలు అల్లాడిపోతున్నాయి. ఏళ్ళతరబడి., విడుదల కావాల్సిన పైకాన్ని సర్కార్ విదిలించక పోవడంతో నానాటికీ సమస్య తీవ్రతరమవు తున్నది. వీధిదీపాలు మాడిపోతే మార్చే దిక్కులేదు. అశ్వారావుపేట లాంటి మేజర్ పంచాయతీల్లోని డ్రెయిన్లను శుభ్రం చేయడానికి శ్రామికులకు ఇవ్వడానికి యంత్రాంగం చేతిలో చిల్లిగవ్వ ఉండటంలేదు. ప్రజలకు మంచినీటిని సరఫరా చేసే ప్రక్రియలో రోజూ అనేక ఖర్చులంటాయి. మోటార్లు కాలిపోతే బాగు చేయించుకోవడం, పివిసి పైపులు వాటి అమరికలకోసం ప్లంబింగ్ మెటీరియల్ సమకూర్చుడం, స్టేషనరీ, ఇలాంటి అవసరా లెన్నింటికో డబ్బు కావాలి. హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్, పుస్తకాల దుకాణాలన్నింటిలో అందినకాడికి అప్పులు తెచ్చి ఇప్పటిదాకా బండి నడిపారు.

16వ పేజీలో...




# వారిని చేర్చుకోవద్దు...

**(మొదటి పేజీ తరువాయి..)**

కాంగ్రెస్ క్యాడర్ సూచిస్తోంది.

**- రాజకీయాల్లో ఆటుపోట్లు -**

2014లో జరిగిన ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు అనూహ్యంగా ఓటమి చెందిన తరువాత నాటి సీఎం కేసీఆర్ స్వయంగా పిలిపించుకుని మంత్రి పదవి ఇచ్చారు. ఆ తరువాత ఎమ్మెల్సీగా, ఉప ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం తుమ్మల 2019లో మరోమారు అనూహ్యంగా ఓటమి చెందిన తరువాత కేసీఆర్ తుమ్మలపై వహించిన నిర్లక్ష్యంతో తుమ్మల కొద్ది నెలల పాటు రాజకీయాల్లో చురుకుగా లేకుండా పోయారు. అయినా నిత్యం ప్రజల్లో ఉంటూ తన క్యాడర్‌ను నిలుపుకుంటూ వారిలో ఎక్కడా నైరాశ్యం లేకుండా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే మరో వైపు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సైతం కేసీఆర్ ఇదే విధంగా అంటీ ముట్టనట్టు వ్యవహరించడంతో ఇద్దరూ కార్యకర్తలతో చర్చించి కాంగ్రెస్ గూటికి చేరారు. అనంతరం ఉమ్మడి జిల్లాని తమ క్యాడర్‌ను సమీకరించి ప్రజల్లో వారికున్న క్రేజ్‌ను ఉపయోగించుకుని 2024లో ఉమ్మడి జిల్లాలో సంచలన విజయాలు నమోదు చేశారు. ఇదే క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులుగా భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం, పొంగులేటి, తుమ్మలకు క్యాబినెట్‌లో కీలక పదవులు లభించాయి. ఒకానొక దశలో సీఎంగా ఉన్న కేసీఆర్ వ్యవహార శైలిని సైతం సున్నితంగా తిరస్కరించగలిగిన నాయకునిగా తుమ్మల కాంగ్రెస్‌లోనూ తన మార్కుతో ఉమ్మడి జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్నారు.

**- అభివృద్ధిలో తుమ్మల మార్క్-**

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కరలేని పేరు తుమ్మల నాగేశ్వరరావు. దమ్మపేట మండలం గండుగులపల్లికి చెందిన తుమ్మల 1982లో టిడిపిలో చేరిన ఆయన 1983 ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. సత్తుపల్లి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా 1985,1994 మరియు 1999లలో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు మూడ సందర్భాలలో ఎన్నికయ్యారు. వాస్తవానికి ఆయన సత్తుపల్లికి చెందినప్పటికి నియోజకవర్గాల రిజర్వేషన్లలో మార్పుల కారణంగా అతను 2009 ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గం నుండి పోటీ చేసి తన ప్రత్యర్థులైన యూనిస్ సుల్తాన్, జలగం వెంకట్రావులను ఓడించాడు. 2014 ఎన్నికల్లో ఆ స్థానంలో మళ్లీ పోటీ చేసి 6000ఓట్ల తేడాతో ఓడిపోయారు.ఆ తర్వాత సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన కారణంగా తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరిగాయి. అనంతరం 2015లో టిఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్సీ సీటు సంపాదించారు. తదనంతరం కెసిఆర్ మంత్రి వర్గంలో రోడ్లు భవనాలశాఖ మంత్రిగా పనిచేశారు. తిరిగి 2017లో జరిగిన పాలేరు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. తిరిగి 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ టిక్కెట్ నిరాకరించడంతో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి సెప్టెంబర్ 2023లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి ఖమ్మం ఎమ్మెల్యేగా పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఓడించి మళ్లీ కాంగ్రెస్ క్యాబినెట్‌లో మంత్రిగా అవకాశం దక్కించుకున్నారు.

**-నలుగురు ముఖ్యమంత్రుల మంత్రి వర్గంలో మంత్రిగా - తుమ్మల**

ఎన్.టి.రామారావు, చంద్రబాబునాయుడు, కేసీఆర్, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రుల మంత్రి వర్గంలో నాలుగు సార్లు మంత్రి అయ్యే అవకాశం రావడంతో తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లాకు కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారు. తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా నుంచి పలు కీలక శాఖల్లో మంత్రిగా పనిచేశారు. 1985లో సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికైన తర్వాత తుమ్మల తొలిసారిగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు మంత్రి వర్గంలో నీటి పారుదలశాఖ మంత్రిగా పనిచేసి తొలిసారిగా ఎన్టీఆర్ కాలువను తవ్వించి బేతుపల్లి చెరువు మిగులు జలాలను మళ్లించి కరువు ప్రాంతమైన వేంసూరు మండలంలోని 57 చెరువులకు నీళ్లు అందించి ఆ ప్రాంత రైతులకు, ప్రజలకు సాగు తాగునీటిని అందించారు. వేంసూరు రైతులు ఆయిల్ ఫాం, పత్తి, వేరుశనగ, వరి, మొక్కజొన్న, జామ, నిమ్మ వంటి ఉద్యానవన పంటలను సాగుచేస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. తదనంతరం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే వివిధ మంత్రి పదవులు చేపట్టి జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్రను చాటుకున్నారు. కేసీఆర్ మంత్రి వర్గంలో మంత్రిగా చేరి ఎన్టీఆర్ కాలువ పునఃనిర్మాణం పనులను చేపట్టారు.అదే విధంగా భక్త రామదాసు, సీతారామ ప్రాజెక్టులు, పాలేరు పాత కాలువ ఆధునీకరణ, పాలేరులో చెక్ డ్యాంల నిర్మాణంతో సాగు, తాగునీరు సౌకర్యం కల్పించి తుమ్మల సరికొత్త అభివృద్ధికి బాటలు వేశారు. 11లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు, సీతమ్మ ప్రాజెక్టు తదితర కీలక ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తిచేసే పనిలో ఉన్నారు. వీటితో పాటు జాతీయ రహదారులు, వంతెనల నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ఈ పామాయిల్ రైతు కోసం అశ్వారావుపేటలో కొత్త పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం, బేతుపల్లి వరద కాల్వ, ఎన్టీఆర్ కాలువ నిర్మాణంతో కరువు భూమిలో పచ్చదనం వెల్లివిరిసింది. లకారం చెరువు ఆధునీకరణతో పాటు ఖమ్మం రూపురేఖలు మార్చే విధంగా అభివృద్ధి సుందర భద్రాద్రికి శ్రీకారం, భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంతో విద్యుత్ వెలుగులు, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉంచారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నారు. ఖమ్మం నగరం సమగ్రాభివృద్ధికి తుమ్మల ఎంతో విశేష కృషి చేశారు. ఒక వైపు జిల్లా అభివృద్ధిలో తన మార్క్‌ను చాటుకుంటునే రాజకీయ ఒడిదుడుకులు సైతం ఎదుర్కొని నిలబడ్డ నేతగా తుమ్మలకు పేరుంది. రాజకీయాల్లో కొన్ని సందర్భాల్లో మాజీ ముఖ్యమంత్రులు, చంద్రబాబునాయుడుతో సైతం విబేధించి తన లక్ష్యాన్ని వెనక్కు తగ్గకుండా పూర్తి చేసేవారనే రాజకీయ పరిశీలకులు పేర్కొంటు న్నారు. రాష్ట్ర రాజకీయాల్లో చోటు చేసుకున్న పరిణామాలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంలోని ఆయనతో సైతం విభేదాలు తలెత్తి బయటకు రావడం జరిగింది. జిల్లాలో ప్రస్తుతం ముగ్గురు క్యాబినెట్ మంత్రులు ఉండగా ఖమ్మం పార్లమెంట్ సీటు విషయంలో విభేదాలు తలెత్తినప్పుడు ఇక్కడ జరుగుతున్న విషయాలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి, హైకమాండ్ దృష్టికి తీసుకువెళ్లి పార్టీకి నష్టం కలగకుండా కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేశారు.

# కొనసాగుతున్న సీబీసీఐడీ విచారణ

**కొత్తగూడెం, మే 30 - ప్రభాతవార్త:**

సింగరేణి బొగ్గు ఉత్పాదన సంస్థలో జరుగుతున్న మెడికల్ బోర్డు అవినీతి, అక్రమాలపై సీబీసీఐడీ అధికారులు ఉక్కుపాదం మోపారు. గత మూడు నాలుగు రోజులుగా జరుగుతున్న సీఐడీ, ఏసీబీ అధికారుల విచారణతో ఒక్కో విషయాలు బయట పడుతున్నట్లు తెలుస్తోంది. అయితే గురువారం నాడు సీబీసీఐడీ అధికారులు మరీ లోతుగా విచారణ చేపట్టడంతో మెడికల్ బోర్డులో చేతివాటం ప్రదర్శించిన అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, వైద్యాధికారులు భయాందోళన చెందుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. మెడికల్ బోర్డులో మొత్తం 13 జబ్బులకు సంబంధించి మెడికల్ బోర్డులో అన్‌ఫిట్ చేస్తారు. సదరు ఉద్యోగి ఖచ్చితంగా జబ్బుతో బాధపడుతున్నాడా లేదా దాదాపుగా లక్ష రూపాయల నుంచి ఇంకా పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు తెలుస్తోంది. సింగరేణి అధికారులతో పాటు, మెడికల్ బోర్డులో ఉన్న వైద్యులు, కార్మిక సంఘాల నేతల పాత్ర ఉన్నట్లుగా స్పష్టమవుతోంది. నిజంగా రోగాల బారిన పడి విధులు నిర్వహించలేని వారికి సైతం అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అనర్హులకు సర్టిఫికెట్లు ఇచ్చి కారుణ్య నియామకాలు జరిగినట్లు తెలుస్తోంది. ప్రధాన ఆస్పత్రి మెడికల్ బోర్డులో ఎంత మంది ఉన్నారు, ఎంత మందికి సర్టిఫికెట్లు జారీ చేశారు ఇలా అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. సీబీసీఐడీ అధికారులు అత్యంత గోప్యంగా జరుగుతోంది. కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ విచారణ కొనసాగుతోంది. అయితే విచారణ నేపథ్యంలో ఇందులో ఎవరెవరు భాగస్వాములుగా ఉన్నారో అనే విషయాలు బయట పడుతున్నట్లు పలువురు చర్చించుకుంటు న్నారు. భారీ మొత్తం లోనే డబ్బులు చేతులు మారాయనే విషయం అవగతమవుతోంది. అయితే ఇప్పటి వరకు ఎంత మంది దగ్గర, ఎంతెంత వసూలు చేసి అర్హత లేని వారిని సైతం అర్హులుగా ముద్రించి కారుణ్య నియామకాల్లో వారి వారసులకు ఉద్యోగాలు ఇచ్చారు, ఒక్కొక్కరి నుంచి ఎంతెంత వసూలు చేశారు అనే విషయాలు కూడా విచారణలో తేలనున్నాయి. అయితే మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న వారు, మెడికల్ బోర్డులో అన్‌ఫిట్ అయిన వారు, ఫిట్ అయిన వారు ఇలా అందరినీ ఒక్కొక్కరిగా విచారిస్తున్నట్లు తేలింది. ఏది ఏమైనా సీబీసీఐడీ అధికారులు విచారణ మరింత కఠినంగా జరిపితే అసలు దొంగలెవరో బయటపడే అవకాశాలు ఉన్నాయని సింగరేణి కార్మికులు చెప్పుకుంటున్నారు.

# విత్తనాల కోసం ఆందోళన అవసరం లేదు

ఎవరూ కూడా విత్తనాల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లక్ష87వేల685 ఎకరాలకు సాగు చేయగా, ఈ సంవత్సరం 2లక్షల1వేయి834 ఎకరాల సాగు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని వీటికి 4లక్షల50వేల347 పత్తి విత్తన ప్యాకెట్లు జిల్లాలో అవసరం కాగా ఇవి కాకుండా అదనంగా మరో లక్ష 60వేల పత్తి ప్యాకెట్లను అందుబాటులో తీసుకువస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే 45వేల ప్యాకెట్లు అమ్మకం జరిగిందన్నారు. బోనకల్‌లో ఓ షాపు నూతనంగా ఓపెన్ చేయడం జరిగిందని పంచమి కావడం వల్ల రైతులకు కలిసి వస్తుందని ఆ రోజు ఎక్కువ మంది రైతులు ఆ షాపు వద్దకు వచ్చి విత్తనాలను కొనుగోలు చేశారని మరుసటి రోజు నుంచి రైతుల రాక తగ్గిపోయిందని పేర్కొన్నారు. వాస్తవాలు తెలియక కొందరు రైతులు విత్తనాల కోసం క్యూలైన్లు కట్టి ఇబ్బందులు పడుతున్నారని తప్పుడు ప్రచారం చేశారని అది వాస్తవం కాదన్నారు. ఒక కంపెనీకి చెందిన పత్తి విత్తనాలు ఆయా కంపెనీలకు చెందిన డీలర్లు వారి చేసే ప్రచారం వల్ల ఒక రకం విత్తనాలకు డిమాండ్ ఉందని, బోల్‌గార్డ్-2(బిజి-2) రకానికి చెందిన ఏ బ్రాండైనా రైతులు కొనుగోలు చేయవచ్చని ఒకే రకం విత్తనాలు వేయడం వల్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉండవచ్చని, అలా కాకుండా రెండు మూడు రకాల బ్రాండ్లను కొనుగోలు చేసి రైతులు సాగు చేయాలని సూచించారు. రైతులను ఎవరైనా మోసాలకు గురిచేసినట్లయితే అటువంటి వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వానాకాలం దగ్గర్లో ఉండని రుతుపవనాలు త్వరలోనే ప్రవేశిస్తున్నాయని వచ్చే నెల రైతులకు ఎంతో కీలకమని సాగు చేసే పనిలో రైతులు నిమగ్నం అవుతున్నారని డీలర్లు,డిస్ట్రిబ్యూటర్లు రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచారని వివరించారు. జిల్లాలో పోలీస్, వ్యవసాయశాఖ, టాస్క్‌ఫోర్స్ బృందాలు ప్రతిరోజు విత్తన షాపులను తనిఖీలు చేపట్టనున్నాయని ఎవరు కూడా ఆందోళన చెందకుండా రైతులను మభ్యపెట్టే వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందివ్వాలన్నారు. జీలుగు, జనుము, పిల్లి పెసర, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, పాస్‌బుక్ ద్వారా 60శాతం సబ్సిడిపై విత్తనాలు కొనుగోలు చేయవచ్చని వివరించారు. రెండున్నర ఎకరాలకు ఒక బ్యాగు రైతులకు సబ్సిడిపై అందిస్తామన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లాలో పోలీస్ వ్యవసాయ అధికారులతో 21 టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. లూజ్ విత్తనాలు, లైసెన్సు లేకుండా అమ్మకాలు, కాలం చెల్లిన విత్తనాలు అధిక ధరలకు విక్రయించినట్లు వెల్లడైతే అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయశాఖ అధికారిణి విజయనిర్మల వ్యవసాయశాస్త్రవేత్త డాక్టర్ రవికుమార్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న నిరాడంబరంగా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**ఖమ్మం, మే 30, ప్రభాతవార్త:**

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిరాడంబరంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిరాడంబరంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ప్రజా ప్రతినిధులు పాల్గొనే కార్యక్రమంలో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు లేకుండా తమ తమ కార్యాలయాల వద్ద నిర్వహించుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో ఉదయం 8గంటల15 నిమిషాలకు పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉదయం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు, అనంతరం కలెక్టరేట్‌లో పతాకావిష్కరణ ఉంటుందన్నారు. జిల్లా అధికారులు సిబ్బందితో సహ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను స్మరించుకోవడం వారి తల్లిదండ్రులను సన్మానించడం చేయాలన్నారు. కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలన్నారు. అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయాలన్నారు. వైద్యశాఖచే ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించే హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. జూన్ 2న సాయంత్రం లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలను తనిఖీ చేసిన కమిషనర్

**కార్పొరేషన్, మే 30, ప్రభాతవార్త:**

నగరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిని మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్‌సురభి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రమణగుట్టలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తూ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల క్రింద మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, పూర్తి చేసిన పనులు ఇంకనూ చేయాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. రన్నింగ్ వాటర్‌తో నూతన టాయిలెట్లు, టాయిలెట్ల మరమ్మత్తులు, పాఠశాల గదుల చిన్న చిన్న మరమ్మత్తులు త్రాగునీరు, విద్యుత్ పనులు, తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు, పెయింటింగ్, తదితర పనులు పూర్తి కావాలన్నారు. పాఠశాల ఆవరణలో ప్రవేశం దగ్గర వెలుతురు వుండేలా వీధి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఖమ్మం కార్పొరేషన్‌లోని మహిళా సంఘాల సభ్యులతో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి, వాటికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు అప్పగించిందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాఠశాలలకు కొత్త హంగులు సమకూరుతున్నాయన్నారు. అన్ని డివిజన్లలోని పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని గొప్పగా చేపట్టి నమోదులు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలి

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్

పాల్వంచ, మే 30 - (ప్రభాతవార్త):

నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. జిల్లాలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని కోరుతూ ఆర్డీవో రవీంద్రనాథ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. జిల్లాలో ఎక్కువగా వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారని, లక్షల ఎకరాల్లో పంటలు, సాగు చేస్తుండటంతో విత్తనాల డిమాండ్ కూడా ఎక్కువగా ఉంటుంది కనుక అది అదునుగా చేసుకొని ముఖ్యంగా జిల్లా ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో వితనతన వ్యాపారస్తులు అమాయక రైతులు, పెట్టుబడి లేని రైతులను ఎంచుకొని వారికి నాణనయత లేని వరి విత్తనాలు ఇస్తున్నారని, మంచి విత్తనాలు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముకుంటున్నారని, ఇలాంటి వాటి నుంచి రైతులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు, లట్టి మురళి, బత్తుల వెంకటేశ్వర్లు, గండమళ్ల కిరణ్, మాదారపు లక్ష్మణ్, గుండు రాజు, నరేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో సీనియర్ పాత్రికేయులు మృతి





కారేపల్లి, మే 30, (ప్రభాతవార్త) :

కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామపంచాయితీ వద్దేర గుంపుకు చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ఓ దినపత్రికలోవిలేకరిగా పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నేతలు గురువారం తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కారేపల్లి, ఇల్లందు మండలాలకు చెందిన పలువురు పాత్రికేయులు తమ్మిశెట్టి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## టి.సి.యస్ జాతీయస్థాయి పరీక్షలో ప్రతిభ కనబరచిన ఎస్‌బిఐటి విద్యార్థులు



ఖమ్మం,విద్యావిభాగం, మే 30, (ప్రభాతవార్త):

ప్రముఖ బహుళజాతి కంపెనీ టిసిఎస్ ఏటా నిర్వహించే జాతీయ స్థాయి పరీక్షకు యస్‌బిఐటి కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వివిధ దశలలో నిర్వహించే ఈ పరీక్షలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి తమ కళాశాలకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. టి.సి.యస్ నేషనల్ క్వాలిఫైర్ టెస్ట్ పేరుతో నిర్వహించే ఈ పరీక్షకు అర్హత సాధించడంతో ప్రముఖ బహుళ జాతి కంపెనీ టిసియస్‌లో ఉద్యోగానికి ప్రాథమికంగా ఎంపిక అయినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు. ప్రైమ్ డిజిటల్, సంస్థ వంటి స్థాయిలలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేసుకుంటారని వారికి వార్షిక ఆదాయంగా 3.6లక్షల నుండి 10లక్షల వరకు అందుతుందని వారు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే 430పైచిలుకు ఉద్యోగాలను తమ విద్యార్థులకు అందించామని వాటితో పాటుగా ఇటువంటి జాతీయ స్థాయి అర్హత పరీక్షలలో కూడా తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఉద్యోగాలకు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్కుమార్ తెలిపారు. తమ విద్యార్థులకు విద్యతో పాటు నిరంతరంగా అందించిన ట్రెనింగ్‌లో తాము జాతీయ స్థాయిలో పోటీ పడగలుగుతున్నామని తెలిపారు. కోడింగ్, అనలిటికల్ స్కిల్స్ అప్టిట్యూడ్‌పై మొదటి సంవత్సరం నుండే శిక్షణను అందిస్తామని తద్వారా అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు తమ విద్యార్థులను సిద్ధం గా ఉంచగలిగామని తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎవివి శివ ప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె.రవీంద్రబాబు, డా.యన్.శ్రీనివాసరావు, టిపిఒ యన్.సవిత, కోఆర్డినేటర్ జి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన లయన్స్‌క్లబ్ చైర్మన్‌కు గౌడ సంఘ నేతలు అభినందనలు

కార్పొరేషన్,మే 30, (ప్రభాతవార్త):



నూతన లయన్స్‌క్లబ్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావుగౌడ్‌కు తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమిలి శ్రీనివాసరావుగౌడ్, జిల్లా కోశాధికారి వడ్లకొండ శ్రీనివాసగౌడ్ గురువారం సంఘం తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవలు అందిస్తున్న డా.బొలికొండ రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని కొనియాడారు.

## అన్నదాన కార్యక్రమం



వైరా, మే30,(ప్రభాతవార్త):

మాదినేని నాగరాణి ఆధ్వర్యంలో మేడిది సుబ్బయ్య హైదరాబాద్ వారి ట్రస్ట్ ద్వారా వైరాలో అన్నదానం నిర్వహించారు. గత రెండు నెలలుగా వైరాలో చలివేంద్రం నిర్వహిస్తున్న మెడిది సుబ్బయ్య ట్రస్ట్ నిర్వాహకులు మెదిది రావు పెళ్లిరోజు సందర్భంగా 100 మందికి పైగా పేదవారికి చిరు వ్యాపారస్తులకు పాత బస్టాండ్‌లో ప్రయాణీకులకు అన్నదానం నిర్వహించారు. నాగరాణి మాట్లాడుతూ గత కొన్ని నెలల ట్రస్ట్ అనేక సేవా కార్యక్రమం అని ప్రతి మనిషి తన సంపాదనలో కొంత పేదవారికి సహాయం అందించాలని అన్నారు. సేవా కార్యక్రమాలతో పేద వారిని ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదినేని కిషోర్, మాదినేని లక్ష్మీనారాయణ,యన్నం మాణిక్యమ్మ, నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వేదపండితులకు నూతన వస్త్రాలు అందజేత




వైరా, మే30,(ప్రభాతవార్త):

లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో సభ్యులు గురువారం స్థానిక షిరిడి సాయి మందిరం నందు మూడు రోజులపాటు జరిగే శ్రీరుద్రసహిత శత చండి పూర్వక పంచాయతన యాగం పురస్కరించుకొని గజ్జల కృష్ణమూర్తి, మణి దంపతుల ధాతృత్వంతో రూ.20వేలు విలువ చేసే నూతన వస్త్రాలను మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనే వేదపండితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజునాగేశ్వరరావు, సీత, గజ్జల కృష్ణమూర్తి, మణి, మాదినేని సునీతప్రసాద్, మిట్టపల్లి శ్రీనివాసరావు, మంజుల, నూకల ప్రసాద్, అన్నపూర్ణ, నూకల శ్రీనివాసరావు, వాణి రాయపూడి నారాయణరావు, ఉష, మిట్టపల్లి నాగేశ్వరరావు, అనురాధ దంపతులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పొదపాటి నాగేశ్వరరావు, లగడపాటి బోసు, విష్ణువర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సమయపాలన పాటించాలి....



కారేపల్లి, మే 30, (ప్రభాతవార్త) :

అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సమయపాలన పాటించాలని కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయామణి గురువారం ఆదేశించారు. కారేపల్లి మండలం గేటు కారేపల్లి, విశ్వనాధపల్లి, భాగ్యనగర్‌తండా సెక్టార్ మీటింగ్స్ సమావేశానికి ఆమె హాజరై నెలవారి రిపోర్ట్స్ మీద రివ్యూ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..... సర్వేలో ఉన్న పిల్లలందరినీ బరువుతీసి, ఎన్‌హెచ్‌టీఎస్ పోషణ ట్రాకర్ ఏపీపీలో గ్రోత్ మానిటరింగ్ 100శాతం అప్‌లోడ్ చేయాలని సూచించారు. అంగన్వాడీ టీచర్లు అందరూ గృహ సందర్శన చేసి తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. 3నుంచి 5సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకొని ప్రీ స్కూలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. విధులలో ఎవరైనా అలసత్వం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని సీడీపీవో హెచ్చరించారు.

## షిరిడి సాయి మందిరంలో చండియాగాలు ప్రారంభం

వైరా, మే30,(ప్రభాతవార్త):



వైరా మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డులో షిరిడి సాయి మందిర ప్రాంగణంలో రుద్ర సహిత శండి పూర్వక పంచాయతన యాగ కార్యక్రమాన్ని భక్తులు [illegible] నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేక పూజలు గోమాతకు పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో హోమం పూజలు నిర్వహించారు. యాగ పూజలు హోమాలు నేటి నుంచి మూడు రోజులపాటు హోమాలు పూజలు నిర్వహించడం జరుగుతుందని, యాగ నిర్వాహకులు రంగుబట్ల రాజశేఖర్‌శరనమ తెలిపారు. యాగాలు చేయడం వలన భక్తులకు మంచి శుభపరిణామాలు జరుగుతుందని తెలిపారు. భక్తులు యాగ పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పూజారులు పాల్గొన్నారు.




## గిరిజనులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు వర్షాకాలంలో అనారోగ్య భారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో గోదావరి వరదల ముంపునకు గురి అయ్యే గ్రామాల గిరిజనులతో లైన్ డిపార్టుమెంట్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, గిరిజన గ్రామాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజన కుటుంబాలకు తెలియజేయాలని ఆయన అన్నారు. వరదల సమస్యాత్మక గ్రామాలను గుర్తించి, రిహాబిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేసి, గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వం అందించే నిత్యావసర వస్తువులు, వైద్య ఆరోగ్య శాఖ తరుపున వైద్య సదుపాయం అందేవిధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. వరద ముంపునకు గురి అయ్యే గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్, మురికి కాలువలను శుభ్రం చేసి నీరు నిల్వ లేకుండా చేయడం వలన వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి గిరిజన కుటుంబాలకు అవగాహన కల్పించడం వలన ఏజెన్సీ గ్రామాలలో అంటు వ్యాధులు రాకుండా నివారించవచ్చునని అన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికార్మికుల సమస్యలను పరిష్కరించాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రఘుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. కొలతల పేరుతో వేతనాలు సరిగ్గా ఇవ్వట్లేదని, 150 నుంచి 100 లోపే పడుతున్నాయని, రూ.300లు ప్రభుత్వం నిర్ణయించిన వేతనం ఇవ్వట్లేదని, పని ప్రాంతంలో దెబ్బలు తగిలిన వారికి మెడికల్ బిల్లు కూడా ఇవ్వట్లేదని , రెండు ఫోటోలు పేరుతో కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలియజేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో వ్యకాస మండల కార్యదర్శి భయ్యా రాము, సీఐటీయూ మండల కన్వీనర్ బర్ల తిరుపతమయ్య, మడకం సోమయ్య, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## పల్లింటి ప్రభావతిని పరామర్శించిన ఆంధ్ర మాజీ ఎంపీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండలంలోని మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన పల్లంటి ప్రభావతి ఇటీవల అనారోగ్యంకు గురై బాధపడుతుండడంతో విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకు చెందిన మాజీ ఎంపీ హర్షకుమార్ వారి నివాసానికి వెళ్లి గురువారం పరామర్శించాడు. అనంతరం యోగ క్షేమాలు అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా కార్యదర్శి బోడ దివ్య, కూరపాటి దాసు, సాయి, బొజ్జ వెంకటేశ్వర్లు, సెనగ పెద్ద పుల్లయ్య, పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో రైతుల భాగస్వామ్యం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




పర్యావరణాన్ని పరిరక్షిస్తూ రైతులకు అదనపు ఆదాయంగా కార్బన్ క్రెడిట్ ప్రోత్సాహకాలను అందించే ఉద్దేశంతో ప్రపంచంలోనే అతిపెద్ద కార్బన్ క్రెడిట్ ప్రాజెక్టు నమోదు చేసిన జీకేఎఫ్ అగ్రో ఫారెస్ట్రీ, క్లైమ్ ట్రెక్ సంస్థలు పనిచేస్తున్న విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో బూర్గంపహాడ్ మండలం బంజర గ్రామంలోని రైతు వేదిక నందు గ్రూప్ సస్టైనబుల్ అగ్రో ఫారెస్టు ప్రాజెక్టు గురించి బూర్గంపహాడ్ మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ అయిన వైష్ణవి, హెల్త్ డిపార్టుమెంట్ అధికారి సోమ్ల నాయక్, సొసైటీ డైరెక్టర్ కొండారెడ్డి పాల్గొని చిన్న, సన్న కారు రైతుల జీవనోపాధిని పెంపొందించడానికి అగ్రోఫారెస్ట్రీ ప్రాజెక్టు వివిధ రకాల చెట్లను నాటడం వలన కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వాతావరణ సవాళ్లకు వ్యతిరేకంగా స్థితిస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా కార్బన్ శోషనకు గణనీయంగా దోహదపడుతుందని వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ బృహత్ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నందు రైతు నాయకులైన సుబ్బారెడ్డి, హై స్కూల్ టీచర్ బాలు, జీ.కే.ఎఫ్, క్లైమ్ ట్రెక్ సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నకు భద్రాద్రి రామయ్య కానుక

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



కొండగట్టు అంజన్నకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం తరుపున గురువారం కానుకలను అందజేశారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో కొండగట్టు ఆంజనేయస్వామి వారికి పట్టువస్త్రాలు, స్వామి వారికి ఇష్టమైన వడమాల, అప్పాల మాలలు సమర్పించారు. జూన్ 1వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టులో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. హనుమాన్ జయంతికు పట్టువస్త్రాలను భద్రాద్రి దేవస్థానం తరుపున అందించడం కొన్నేళ్ళుగా నుంచి ఆనవాయితీగా వస్తుంది.

## వైభవంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి వారి కళ్యాణం వైభవంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## గుట్కాపాన్ మసాలాల నిషేధం పట్ల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గుట్కా, పాన్ మసాల విక్రయాలపై తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, పాత మార్కెట్ వర్తక సంఘం సభ్యుడు కలిగినీడి వినోద్ గురువారం ఒక ప్రకటనలో అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమీషనర్ డా.దాసరి హరిచందన ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్త పరిచారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వీటి తయారీ, నిల్వ, పంపినీ, రవాణా, అమ్మకాలపై పూర్తి స్థాయిలో నిషేధం విధించడం పట్ల ప్రజల ఆరోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ అర్థం అవుతుందని అన్నారు.

## సీహెచ్‌సీకి ఫ్యాన్లు వితరణ చేసిన మిత్రులు

సారపాక ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో(కమ్యూనిటీ హెల్త్ సెంటర్) వైద్యం కోసం వచ్చిన వారికి ప్రధాన వార్డులో ఫ్యాన్లు లేకపోవడం గమనించిన సారపాక ఎంఎంటీ ఎంటర్ ప్రైజెస్ యజమాని కన్నెదారి రమేశ్ తన స్నేహితుడు సీనియర్ పాత్రికేయులు అబ్దుల్ ఘనితో కూడి 4 ఫ్యాన్లను గురువారం ఆసుపత్రి వైద్య అధికారి అనితకు అందించారు. ఈ సందర్భంగా వితరణ చేసిన కన్నెదారి రమేశ్‌కు అబ్దుల్ ఘనికి ఆసుపత్రి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్టు సురేష్, ల్యాబ్ టెక్నీషియన్ హరినాయక్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపోయిన వారిని ఆదుకుంటాం

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:



గురూరం భద్రాచలం కూనవరం రోడ్ నందు కరకట్ట నిర్మాణ పనులు జరుగుతుండగా పంట పొలాలకు నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన చెందుతుండగా వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేయగా .. విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకుడు రత్నం రమాకాంత్ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు హైదరాబాద్‌లో ఉండగా చరవాణి ద్వారా శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ డిపార్ట్మెంట్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సంఘటన స్థలానికి పర్యవేక్షించమని తెలియజేశారు. అధికారులు ఫోన్లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వెంకటరావు రైతుల సమస్యలను వివరించగా స్థానిక శాసనసభ్యులు రెండు రోజుల్లో భద్రాచలం చేరుకొని సంఘటనా స్థలానికి వచ్చి వారి సమస్యలను పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు వారి పనులు ప్రారంభించుకోమని కరకట్ట నిర్మాణ కాంట్రాక్టర్‌కు తెలియజేశారు. తెల్లం వెంకట్రావ్ వెంటనే స్పందించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, నర్రా రాము, పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర చిహ్నాలను తొలగిస్తే ప్రజా ఉద్యమే

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర 4 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల కోసం, చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ రథసారధి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర చిహ్నాలను కేసీఆర్ ప్రతిపాదన చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జీ.ఓ నెం.207 ద్వారా చట్టం చేయడం జరిగిందని, చట్టం ద్వారా వచ్చినటువంటి రాష్ట్ర చిహ్నాలను తొలగిస్తే ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి మానే రామకృష్ణ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, అధికార చిహ్నాలను అవమానిస్తారా, అవి రాచరికపు గుర్తులు ఏమాత్రం కావని, వెయ్యేండ్ల చరిత్ర గల తెలంగాణ సాంస్కృతిక వైభవ చిహ్నాలు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారు ఇవాళ్ళ ధ్వంసం చేయ్యడానికి ప్రయత్నిస్తున్నారని, కేసీఆర్ ఆనవాళ్ళు మీద కాదని, తెలంగాణ వారసత్వపు పునాదుల మీద అందుకనే యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు.

# అడుగడుగునా గుంతలే... ఆదమరిస్తే ప్రాణాలు గల్లంతే...

### - ప్రమాదాలకు నిలయంగా మారిన మధిర రైల్వే ఓవర్ బ్రిడ్జి-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

(మధిరరూరల్-ప్రభాతవార్త):

మధిర పట్టణ నడిబొడ్డులో ఉన్న రైల్వే ట్రాక్ పట్టణాన్ని రెండుగా విడదీస్తున్న క్రమంలో దీనిపై అనుసంధానంగా వాహనాల రాకపోకలు కొనసాగించేందుకు ఏర్పాటుచేసిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత కొంతకాలం వరకు ప్రజలకు సేవలందించింది. గడిచిన పదేళ్ల కాలంగా ఈ బ్రిడ్జిపై ఉన్న శ్లాబ్‌ల జాయింట్ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన రబ్బరు ప్యాడ్లు కొన్ని ప్రాంతాల్లో పనికిరాకుండా పోగా మరికొన్ని ప్రాంతాల్లో అవి లేకుండాపోయాయి. పిల్లర్లకు పిల్లర్ల మధ్య వేసిన శ్లాబ్‌ల మధ్య గాడీలు కాలువ లాగా ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతుంది. ఈ సమస్యపై పదేళ్లకాలంగా మధిరలో ఉన్న ఆర్‌అండ్‌బీ అధికారులు నిత్యం చూస్తున్నప్పటికీ వారి వాహనాలు ఇదే రహదారిపై రాకపోకలు సాగిస్తున్నప్పటికీ వీటి మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. నిత్యం వందలాదిగా ప్రయాణం సాగించే భారీ వాహనాలతోపాటు కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు ఇతర వాహనాలు ఈ బ్రిడ్జి మీదుగా వెళ్తున్న క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకొనే వారే కరువయ్యారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. గుంటలు ఏర్పడిన ప్రాంతంలో వాహనాలను తప్పించబోయి ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొట్టి పలువురు మృత్యువాతపడటంతోపాటు



మరికొందరు క్షతగాత్రులైన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయి. బుధవారం రాత్రి మధిర ఆర్టీసీ డిపోలో అద్దె బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్న ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి ప్రమాదానికి గురై మృతిచెందిన సంగతి విదితమే. గడిచిన పదేళ్ల కాలంలో వందల కోట్ల అభివృద్ధి పనులు నిర్వహించామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు నిత్యం పట్టణ మీదుగా రాకపోకలు సాగించే ప్రయాణీకులు సమస్యను



పట్టించుకోకపోవడం శోచనీయం. అంతర్రాష్ట సరిహద్దు ప్రాంతాలకు ఈ బ్రిడ్జి గూండా రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత ప్రాధాన్యత కల్గిన ఈ బ్రిడ్జిపై గుంతలకు మరమ్మతులు చేసే నాథుడే కరువయ్యారని ప్రయాణీలు వాపోతున్నారు. ఇప్పటికైనా రోడ్లు భవనాలశాఖ అధికారులు స్పందించి ఆర్ఓబీపై నెలకొన్న సమస్యను పరిష్కరించే దిశగా తక్షణ మరమ్మతులు చేపట్టాలని, ప్రధాన రహదారిపై వాహనాలను అలర్ట్ చేసే దిశగా ఏర్పాటుచేయాల్సి న హెచ్చరిక బోర్డులపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఏర్పాటుచేయాలని అన్నివర్గాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఆర్ఓబీపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేయించేవిధంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవ చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# గొర్రెల పంపిణీపై చేతులెత్తేసినట్లేనా ..?

### -డీడీల సొమ్ము వెనక్కి ఇవ్వాలని అధికారుల నిర్ణయం -అయోమయంలో జీవాల కాపరులు

## -నోరు మెదపని అధికార యంత్రాంగం

గుండాల, ప్రభాతవార్త :

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంగళం పాడే వాతావరణమే కొట్టొచినట్లు కనిపిస్తుంది. జీవాల పెంపకాన్ని నమ్ముకుని బతుకు భారాన్ని కొనసాగిస్తున్న గొల్ల కురుములకు చేయూత అందించాలనే మహోన్నత లక్ష్యంతో గత ప్రభుత్వం అమలు చేసిన జీవాల పంపిణీ కార్యక్రమంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. దొరికిన చోటేల్లా అప్పు సప్పు చేసి లబ్ధిదారుల కాంట్రిబ్యూషన్ కింద రూ.43,750 చొప్పున యాదాద్రి భువనగిరి జిల్లాలో 342 మంది డీడీలు చెల్లించి నెలలు గడిచిపోతున్నాయి. నిత్యం గొర్రెల పంపిణీ కోసం ప్రభుత్వ అధికారుల చుట్టూ జీవాల కాపరులు చెప్పులు అరిగేలా తిరుగుతున్న వారి గోస తీర్చే నాధుడే కరువయ్యారు. గత ప్రభుత్వం 2017 జూన్ 20న జీవాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన యాదాద్రి భువనగిరి జిల్లాలో వేలాదిమంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా జిల్లాలో 34,045 లబ్ధిదారులు ఉండగా మొదటి విడత 18,655 మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేశారు. రెండవ విడత 15,390మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉండగా అందులో 3,132 మంది లబ్ధిదారులు రూ.43,750 చొప్పున డీడీలు చెల్లించారు. ఇందులో కేవలం 2,790 మంది లబ్ధిదారులకు మాత్రమే గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. మరో 342 మంది లబ్ధిదారులు డీడీల రూపకంగా రూ.43,750 చొప్పున చెల్లించి నెలలు గడిచిపోతున్నా బాధిత లబ్ధిదారులకు జీవాలను అందించాలనే ఆలోచనలను సైతం కలగకపోవడం గమనార్హం. కాగా .. జీవాల వృత్తినే నమ్ముకుని బతుకు పోరాటం సాగిస్తున్న గొల్ల కురుమలకు చేయూత నివ్వాల్సి న అధికార యాంత్రాంగం సైతం జీవాల పంపిణీ వైపు కసరత్తు చేయకపోవడం పట్ల బాదిత కుటుంబాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ముచ్చటగా ఏడేండ్లు గడిచిపోతున్నా నేటికి యాదాద్రి జిల్లా పరిధిలోనే గుండాల, మోత్కూరు. రామన్నపేట, వలిగొండ, ఆత్మకూరు(ఎం), మోటకొండూరు తదితర మండలాల్లో లబ్ధిదారులు డీడీలు చెల్లించి జీవాల పంపిణీ కోసం చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. డీడీల కాంట్రీబ్యూషన్ వాటాల కోసం పుస్తె పోగులను తాకట్టు పెట్టి తెచ్చిన డబ్బులకు వడ్డీలు చెల్లించలేక ఇక్కట్లకు గురవుతున్న అనేకమంది లబ్ధిదారులు తాము చెల్లించిన డీడీ డబ్బులను తిరిగి ఇవ్వాలంటూ అధికార యంత్రాంగంపై కాళ్ళ వేళ్ళ పడి బ్రతిమలాడుకునే దుస్థితి జిల్లాలో నెలకొంది. సుమారుగా 150 మంది లబ్ధిదారులు తాము కట్టిన డీడీల డబ్బులు తిరిగి చెల్లించాలంటూ ఏకంగా జిల్లా ఉన్నతాధికారులకు ధరఖాస్తులు చేసుకోవడం పట్ల గొల్ల కురుమల పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో ఇట్టే అవగతం అవుతుంది. ఏండ్ల తరబడి నుంచి వృత్తినే నమ్ముకుని జీవనం గడుపుతున్న గొల్ల కురమలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలని గత పాలకులు గొర్రెల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుడితే గత డిశంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం డీడీలు చెల్లించిన లబ్ధిదారులకు అయినా గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేలా అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలను జారీ చేయలేక పోయింది. అనేక పర్యాయాలు జీవాల కాపరులు జిల్లా కేంద్రంలో జీవాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రయోజనం లేకుండా పోవడంతో విసిగి వేసారిన పలువురు కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడించడంతో పాటు, తమకు మిగిలింది ఆత్మహత్యనే శరణ్యం అంటూ జీవాల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న అధికార యంత్రాంగం ముందు కన్నీళ్ళ పర్యంతం వ్యక్తం చేసిన సంఘటనలు సైతం లేకపోలేదు. దీంతో ఎలాగైనా తాము జీవాల పంపిణీ చేసే పరిస్థితి లేదని భావించిన అధికార యంత్రాంగం డీడీలు చెల్లించిన లబ్ధిదారులు తమ డబ్బులు తమకు ఇవ్వాలని ధరఖాస్తులు చేసుకుంటే తిరిగి చెల్లిస్తామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు తేల్చి చెప్పడంతో సుమారుగా 150 మంది లబ్ధిదారులు జిల్లా అధికారులకు ధరఖాస్తు చేసుకున్నారు. దశల వారీగా డీడీలు చెల్లించిన లబ్ధిదారులకు తిరిగి డబ్బులు చెల్లించేందుకే మొగ్గు చూపుతున్నారే తప్ప జీవాల పంపిణీ కార్యక్రమానికి కసరత్తు చేసే ఆలోచనలు దరిదాపుల్లో కనిపించడం లేదు. జీవాల పంపిణీపై వేలాది కుటుంబాలు ఆధారపడి బతుకు పోరాటాలు సాగిస్తున్న జీవాల కాపరులకు మరింత చేయూత ఇస్తుందని భావించినప్పటికి ఆశలు అడియాశలుగానే మిగిలిపోతున్నాయని బాధిత కుటుంబసభ్యులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు

మధిరరూరల్, మే 30, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ ఆరోపించారు. గరువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాదోపిడీ చేస్తున్నాయని, ఫీజుల పేరిట లక్షలాదిరూపాయలు వసూలు చేస్తున్నారని వీటన్నింటిపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్య పేదవారికి అందని ద్రాక్షగా మారిందని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను అంగడి సరుకుగా మార్చాయని విమర్శించారు. ఫీజుల నియంత్రణ చట్టం పటిష్టంగా అమలుచేయకుండా గత ప్రభుత్వం కాలయాపన చేసిందన్నారు. పాఠశాల విద్యా ఫీజుల నియంత్రణపై తిరుపతిరావు కమిటీ వేసి దాని విషయాలు బహిర్గతం చేయలేదన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థని పూర్తి ప్రక్షాళన చేసి ఫీజలు నియంత్రణపై కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై రాష్ట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు.

## జయమ్మకు డాక్టర్ రామనాథం నివాళి

మధిరరూరల్, మే 30, ప్రభాతవార్త:



మధిర మండలం అల్లీనగరం గ్రామంలో సీనియర్ టీడీపీ నాయకుడు దివంగత బండి రత్తయ్య సతీమణి, బండి సుబ్బారావు, బండి రంగారావు, తన్నీరు జ్యోతిల మాతృమూర్తి(85) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపం తెలిపారు. కార్యకక్రమంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి ఉపేంద్ర, మద్దినేని ప్రసాద్ పాల్గొన్నారు.

## టీవీఎస్ ఎక్స్ఎల్ షోరూం యజమాన్యంపై ఫిర్యాదు



మధిరరూరల్, మే 30, ప్రభాతవార్త:

మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన మెనుగు గాంధీ అనే రైతు 22నెలల క్రితం టీవీఎస్ ఎక్స్ఎల్ షోరూమ్‌లో ద్విచక్రవాహనాన్ని కొనుగోలు చేశారు. నాలుగు రోజుల తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తామని డబ్బులు తీసుకొని షోరూమ్ యజమానులు 22నెలలు గడిచినా రిజిష్ట్రేషన్ చేయించటం లేదని బాధితుడు గాంధీ గురువారం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. షోరూమ్ నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డిని అడిగితే కృష్ణారెడ్డిని అడగమని, కృష్ణారెడ్డిని అడిగితే మేనేజర్ అడగని ఇలా వందసార్లు తిరిగినా తనను పట్టించుకోవడం లేదని ఫిర్యాదులో వాపోయాడు. గాంధీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

**- జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు**

*కొత్తగూడెం, మే 30 - ప్రభాతవార్త:* ఆరుగాలం ఎంతో శ్రమకోర్చి వ్యవసాయ పెట్టుబడుల కోసం వడ్డీలకు తీసుకొచ్చి ఖర్చు పెట్టిన రైతులు నకిలీ విత్తనాలు వల్ల లక్షల రూపాయలు నష్టపోయిఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అలా రైతులు నష్టపోకుండా నకిలీ విత్తనాలు అమ్మే షాపులను గుర్తించి యజమానులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ సీజన్



ప్రారంభమవుతున్నందున రైతులకు కావాల్సిన అన్ని రకాల విత్తనాలను డిమాండ్‌కు సరిపోయే విధంగా వ్యవసాయ మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకొని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ దేశానికి పట్టుకొమ్మలు రైతులేనని,ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా దేశానికి ఆహారం అందించే వ్యవసాయ రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా రైతులకు అండగా ఉండే విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని కోరారు.

# రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన

**- రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు సకాలంలో అందించాలి- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, మే 30 - ప్రభాతవార్త:* రైతులకు వెంటనే పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువులు సకాలంలో అందజేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందని, వడ్ల కొనుగోళ్లలో కటింగ్ పేరుతో దోచుకుంటున్నారని ఆరోపించారు. రైతులు



ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాల కోసం క్యూలైన్లు కట్టడం దారుణమన్నారు. బీటీ2 రకం పత్తి గింజల ఎంఆర్‌పీ ధర రూ.864 ఉంటుందని, యూఎస్ అగ్రి సీడ్స్ రకం విత్తనాలు బ్లాక్ మార్కెట్‌లో 1600 నుంచి రూ.2 వేలు వరకు అమ్ముతున్నారని, అటువంటి డీలర్లను గుర్తించి వారి డీలర్‌షిప్ రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రైతులు విత్తనాలు కొనడానికి ఖరీఫ్ సీజన్ రైతుబంధు నిధులు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులకు జిలుగు, పిల్లిపెసర, పెసర విత్తనాలు, కంది గింజలు ఇవ్వాలని కోరారు. గత సీజన్‌లో నకిలీ విత్తనాల వల్ల చాలా మంది వరి, మిర్చి వేసిన రైతులు నష్టపోయారని, ఈ సీజన్‌లో నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగా రవిశంకర్, సందెల సందీప్, సమీర్, నన్ను పాల్గొన్నారు.

## విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధంకండి

**- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరరావు**

*లక్ష్మీదేవిపల్లి, మే 30 - ప్రభాతవార్త:* విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్ఈ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన జెండా దిమ్మెను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యుత్ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలు ప్రమాదకరంగా మారాయన్నారు. దేశంలో అత్యంత కీలకమైన విద్యుత్ రంగాన్ని కార్పోరేట్ కంపెనీలకు దోచిపెట్టే విధానాలను పోరాటాల ద్వారానే ప్రతిఘటించాలని అన్నారు. ఐక్యత పోరాట నినాదంతో 1970లో సీఐటీయూ ఆవిర్భావించిందన్నారు.



సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలపై పోరాటాలను సీఐటీయూ నిర్వహించిందని గురునత చేశారు. జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారీ, స్వామి, రమేష్, రాజు, శ్రీనివాస్, నర్సింహారావులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలు తనిఖీ



*జూలూరుపాడు, మే 30 - ప్రభాతవార్త:* మండలంలోని విత్తన దుకాణాలను గురువారం వ్యవసాయశాఖ శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనాలు కంపెనీల వారీగా పరిశీలించి వాటికి సంబంధించిన పత్రాలను తనిఖీ చేశారు. వెంగన్నపాలెం, జూలూరుపాడులోని అన్ని దుకాణాలను తనిఖీ చేసినా అనంతరం వ్యవసాయ శాఖ అధికారి రఘుదీపిక మాట్లాడుతూ... నకిలీ విత్తనాలపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, కుటుంబ రావులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించాలని రోడ్డెక్కిన వినోభానగర్ గ్రామస్తులు



*జూలూరుపాడు, మే 30 - ప్రభాతవార్త:* మండల పరిధిలోని వినోభానగర్ గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలంటూ పలువురు గ్రామస్తులు రోడ్డెక్కారు. గురువారం ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గత నెల రోజులుగా నీటి ఎద్దడి నెలకొందని, అధికారులకు తెలిపినా ఎవరు పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించినీటి ఎద్దడి నివారించాలంటూ నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఎస్సై జీవన్‌రాజు అక్కడికి చేరుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులకు నచ్చజెప్పి ట్రాఫిక్‌ను కొనసాగించారు.

## పీవీకే గని సమస్యలపై మేనేజర్‌కు వినతి



*రుద్రంపూర్, మే 30 - ప్రభాతవార్త:* పీవీకే గనిలో ఉన్న సమస్యలపై గని మేనేజర్ పాలడుగు శ్రీనివాసరావును ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ హుమాయున్ అధ్యక్షతన వినతి పత్రం అందించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్‌రావు, గట్టయ్య, నాగేశ్వరరావు, సందెబోయిన శ్రీనివాస్, రాజేశ్వరరావు, రమేష్, రాంచందర్, నారాయణ, బూక్యా రమేష్, దేవ్‌సింగ్, శివ, భాస్కర్, డీవీ రమణ, కుమార కృష్ణ, రమణ, పరమేష్, శ్రీనివాస్, ఈశ్వరయ్య, సుమన్, గౌస్, విక్రమ్, కన్నయ్య, లగ్గాల అజయ్, మనీష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న మథర్‌థెరిస్సాబ్లడ్ డోనర్స్

*రుద్రంపూర్, మే 30 - ప్రభాతవార్త:* అత్యవసర



పరిస్థితుల్లో ఆపదలో ఉన్న వారికి మథర్‌థెరిస్సా బ్లడ్ డోనర్స్ ఆదుకుంటున్నారు. తమకు వెంటనే రక్తం కావాలని ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే స్పందించి వారిని ఆదుకునేందుకు ముందుంటున్నారు. సమయానికి రక్తాన్ని అందించి వారి ప్రాణాలను కాపాడుతూన్నరు. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఐదు నెలల బాలుడికి ప్లేటెల్స్ సెల్స్ తక్కువగా ఉన్న కారణంగా గురువారం బీ పాజిటీవ్ రక్తం కావాలని ఫోన్ చేయడంతో సభ్యుడు అజయ్ స్పందించి రక్తాన్ని అందించాడు. అదే విధంగా నాలుగేళ్ల బాలుడు సాకేత్‌కు కంటి సర్జరీ కోసం రక్తం కావాల్సి ఉండగా ట్రస్టు సభ్యుడు ముఖేష్ గూడెల్లి వెంటనే స్పందించి రక్తాన్ని అందించారు. ఈ సంస్థను స్థాపించి సుమారు ఒక ఏడాది కాలంలో ఎంతో మందికి రక్తాన్ని అందించారు. ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సిన వారు 7559285431 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## అల్లూరయ్యకు నివాళులర్పించిన జోగారావు



*చుంచుపల్లి, మే 30 - ప్రభాతవార్త:* మండలంలోని రామాంజనేయకాలనీ పంచాయతీ సైనిక్‌పురి కాలనీకి చెందిన సీనియర్ పాత్రికేయుడు, వ్యాపారవేత్త జింకా రాజేంద్రప్రసాద్ తండ్రి అల్లూరయ్య ఇటీవల మృతిచెందారు. గురువారం ఆయన స్వగృహంలో జరిగిన దశదిన కర్మల కార్యక్రమంలో మీడియా మిత్రులతో పాటు మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేఖరులు కనుకు వెంకటేశ్వర్లు, వాసాల సంపత్, జిల్లా స్టాఫ్ శ్రీనివాస్, వివిధ పత్రికల సోదరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సేవ చేయడం దైవ సేవతో సమానం



కొత్తగూడెం టౌన్, మే 30 - ప్రభాతవార్త: దివ్యాంగులకు సేవ చేయడం దైవ సేవతో సమానం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ ప్రమాదంలో దివ్యాంగుడిగా మారిన బర్కాక్యాంపుకు చెందిన గుబ్బల సతీష్‌కు శస్త్ర చికిత్స కోసం శ్రీనగర్‌కాలనీ మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ రూ.18 వేలు ఆర్థికసాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. దివ్యాంగులకు సేవ చేయడం దైవ సేవతో సమానమని, దివ్యాంగులకు చేయూతనందించి ప్రోత్సహిస్తే ఉన్నత స్థితికి చేరుకుంటారని, గుబ్బల సతీష్‌కు ప్రభుత్వం నుంచి సహకారం అందించే ప్రయతనం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, గుండపనేని సతీష్, కళాబాబురెడ్డి, చాంద్‌పాషా, కాటి నాగేశ్వరరావు, శైలజ, గోవిందు పాల్గొన్నారు.

### రెండో ఏఎన్‌ఎంల శ్రమను, త్యాగాన్ని గుర్తించాలి

రెండో ఏఎన్‌ఎంలను క్రమబద్ధీకరించాలి




కొత్తగూడెం, మే 30 - ప్రభాతవార్త: దశాబ్దన్నరకు పైగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న రెండో ఏఎన్‌ఎంల శ్రమను, త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి క్రమబద్ధీకరణ ప్రక్రియ చేపట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ రెండో ఏఎన్‌ఎం అసోసియేషన్ జిల్లా ప్రథమ మహాసభ గురువారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 17 ఏళ్లుగా ద్వితీయ శ్రేణి ఏఎన్‌ఎంలుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వాములవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, కంచర్ల జమలయ్య, రామాం జనేయులు, వేల్పుల మల్లికార్జున్, ప్రియాంక, రాములమ్మ, ఇందిర, సోందె కృష్ణవేణి, సత్యావాణి, కొమరం బాలనాగమ్మ, బానోత్ పార్వతి, ప్రియాంక, ఇందిర, అరుణ, సారిక, పుష్పర, జ్యోతి పాల్గొన్నారు.

### ఆధునాతన పరికరాలతో నూతన జిమ్ ప్రారంభం



రుద్రంపూర్, మే 30 - ప్రభాతవార్త: రామవరంలోని హనుమాన్ జిమ్‌లో ఫిట్నెస్ జిమ్ కొత్త తరహాతో అధునాతన పరికరాలతో పున:ప్రారంభించారు. ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోత్కూరి ధర్మారావు, సుధాకర్‌లు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, భాను కమల్, పూర్ణచందర్, జిమ్ అధినేత కమలాకర్‌లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యజమానులతో అటవీశాఖ అధికారుల సమావేశం




జూలూరుపాడు, మే 30 - ప్రభాతవార్త: మండలంలో అటవీ ప్రాంత సమీప గ్రామాల్లో ఉన్న ట్రాక్టర్ యజమానులతో గురువారం ఫారెస్టు రేంజ్ అధికారి ప్రసాదరావు సమావేశం నిర్వహించారు. ట్రాక్టర్ యజమానులకు కొన్ని సూచనలు, హెచ్చరికలను జారీ చేశారు. ఆర్‌వోఎఫ్‌ఆర్ పత్రాలు కలిగి ఉన్న భూముల్లో మాత్రమే దుక్కులు దున్నాలన్నారు. జేసీబీలు కానీ, డోజర్లు, ప్రొక్లైన్లు కానీ అనుమతి ఉన్న భూముల్లో మాత్రమే ఉపయోగించాలన్నారు. ఆర్‌వోఎఫ్‌ఆర్ అనుమతి లేని భూములతో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవేశించి దుక్కులు దున్నినట్లైతే ట్రాక్టర్లను సీజ్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సూరారం, వినోభానగర్, కేసుపల్లి, రాంపురం, కొత్తూరు, గుండెపూడి, బేతాళపాడు, పాపకొల్లు, నల్లబండబోడు తదితర గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు అటవీశాఖ సిబ్బంది లక్ష్మీనర్సు మల్లయ్య, సలీం, ఎఫ్‌బీవో వెంకటేశ్వర్లు, విజయలక్ష్మీ, కిషన్, రవి, రేఖ, శ్రీలత పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి



జూలూరుపాడు, మే 30 - ప్రభాతవార్త: ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలిన అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో జ్వరాలు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, హెడ్ నర్సు వరలక్ష్మీ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

### కోర్టు సూపరింటెండెంట్‌కు పదవీ విరమణ సన్మానం



కొత్తగూడెం లీగల్, మే 30 - ప్రభాతవార్త: జిల్లా కోర్టు ప్రాంగణంలోని మీటింగ్ హాల్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేసిన రషీద్ అలీఖాన్ గురువారం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు కోర్టు సిబ్బంది ఘనంగా సత్కరించారు. మార్చి 1983 సంవత్సరంలో స్టెనోగ్రాఫర్‌గా కోర్టులో జాయిన్ అయ్యాడు. 27 సంవత్సరాలు అప్రతిహాతతంగా పనిచేశాడు. ఆ తర్వాత కోర్టు సూపరింటెండెంట్‌గా ప్రమోషన్ వచ్చి, మణుగూరు కోర్టులో, కొత్తగూడెం ప్రిన్సిపల్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో, ఖమ్మం ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టులో, ఖమ్మం సబ్ కోర్టులో, కొత్తగూడెం సబ్ కోర్టులో పనిచేస్తూ మే 2017న రిటైర్డ్ అయ్యారు. ఆ తర్వాత అదనపు ఐదవ జిల్లా కోర్టు కొత్తగూడెంలో డిసెంబర్ 2018లో కాంట్రాక్టు బేసిక్‌పై సూపరింటెండెంట్‌గా జాయిన్ అయ్యారు. జిల్లా ఆవిర్భవించి, మొదటి అదనపు జిల్లా కోర్టులో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి రమేష్, డీకొండ రవి, లగడపాటి సురేష్, మీనాకుమారి, ఉష, బి.సిద్దార్థ, సాయి కృష్ణ, ప్రణవి, రాంకుమార్, స్రవంతి, పుష్ప, అన్వర్, నరేష్, మెండు రాజమల్లు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## ముగిసిన వేసవి క్రీడా శిక్షణా శిబిరం



పాల్వంచ రూరల్, మే 30 - ప్రభాతవార్త: గిరిజన సంక్షేమశాఖ భద్రాచలం పీవో ప్రతీక్‌జైన్, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మల ఆదేశాల మేరకు గిరిజన సక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరం



గురువారంతో ముగిసింది. ఈ శిబిరంలో 60 మంది బాలురు, 60 మంది బాలికలు మొత్తం 120 మంది పాల్గొన్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, జిల్లా క్రీడల అధికారి గోపాల్‌రావులు పాల్గొన్నారు. క్రీడాకారులను అభినందించారు. శిక్షణా శిబిరాలు సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిభ కనపర్చిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌వోలు వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, హెచ్‌ఎంలు చందు, పీడీలు వెంకటేశ్వర్లు, రామారావు, రాంబాబు, నాగమణి, వాపనమ్మ, డి.రవి, కోచ్‌లు నాగరాజు, వాసు, మారప్ప, ప్రసాద్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన

పాల్వంచ రూరల్, మే 30 - ప్రభాతవార్త: మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయంలో దేవస్థాన ఈవో సుదర్శన్ ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. వచ్చేనెల 5వ తేదీన బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అమ్మవారి ఆలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. పూర్తి వివరాల కోసం 9866923261, 630308458 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు ఇవ్వాలి

పాల్వంచ, మే 30 - ప్రభాతవార్త: రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు ఇవ్వాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ పార్టీ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులు. భాగంగా జిల్లాలోని పాల్వంచ మండల ఏవోకు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెమోరాండం అందించారు. నిమ్మల రాంబాబు, పూనెం రమేష్‌లు మాట్లాడుతూ రైతులు దుక్కులు దున్నుకొని విత్తనాలు నాటేందుకు సిద్ధంగా ఉన్నారని, కానీ ప్రభుత్వం మాత్రం విత్తనాలు, ఎరువులు, బ్యాంకు రుణాలు, రైతాంగానికి అందించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని, బడ్జెట్ కూడా ప్రకటించలేదని అన్నారు. దీనివల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రైతులను నకిలీ విత్తనాల బారిన పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయబారపు వెంకటేశ్వర్లు, కుంజా రమేష్, యలమంచి కోటయ్య, యల్లయ్య, లింగస్వామి, పుల్లయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

# జియస్టీ బిల్లులు లేకుండా విచ్చలవిడి వ్యాపారాలు

**గిరిజన ప్రజలను మోసం చేస్తున్న దళారులు**

**లక్షల టర్నోవర్‌లతో ప్రభుత్వాదాయానికి గండి**

**నెలసరి మామూళ్ళ మత్తుల్లో శాఖ అధికారులు**

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :**
ప్రభుత్వానికి వివిద రకాల వ్యాపారాల ద్వారా, వాణిజ్యాల ద్వారా వచ్చే ఆదాయానికి భారీగా గండుకొడుతూ లక్షల్లో టోకరా వేస్తున్నారు. జియస్టీ నంబర్ ఒక షాపుతో తీసుకొని వేరోక షాపులో ఎటువంటి బిల్లులు లేకుండా నిత్యం లక్షల రూపాయల టర్నోవర్ సాగిస్తున్నారు. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో గిరిజన ప్రాంతాల ప్రజలకు అధిక ధరలకు నాణ్యతలేని సరుకులను, పనిముట్లను విక్రయిస్తూ బడా మోసాలకు పాల్పడుతున్నాగానీ ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై పలు అనుమానాలు ప్రజలలె రేకెత్తుతున్నాయి. ఈ తరహా వ్యాపారాలు గత కొంత కాలంగా ఈ ప్రాంతానికి చెందిన వర్తకులు, వ్యాపారస్తులు కొనసాగించే వారు. వారినెవరూ పట్టించుకోక పోవడంతో ఇతర ప్రాంతాలనుండి, ఏకంగా ఇతర రాష్ట్రాల నుండి ఈ ప్రాంత గిరిజనులను దోచుకోవడానికి వ్యాపారులు ఎక్కువ మక్కువ చూపుతున్నారు. ఈ విషయం ఇన్నాళ్ళ తర్వాత వెలుగులోకి రావడంతో స్థానికులు కొందరు అవురా అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. స్థానికంగా ఉన్న కనకదుర్గా ప్లైవుడ్ అండ్ హార్డ్ వేర్ షాపులో దోపిడికి గురైన ఓ భాదితుడి ప్రశ్నల వలన దోపిడీ వ్యవహారం రచ్చగా మారింది. బాధితుడు తెలిపిన వివరాలను పరిశీలన చేస్తే బుధవారం సాయంత్రం ఓ గిరిజన కుటుంబానికి చెందిన వ్యక్తి తన ఇంటికి కావాలసిన ప్లైవుడ్ , ఇనుప సామాన్లు వగైరా కొనుగోలు చేశాడు. అతనికి కావాలసిన అన్నింటిని తీసుకున్న తర్వాత మొత్తం బిల్ వేయమని షాపు యజమానికి చెప్పాడు. బిల్ చూసి సదరు గిరిజన భాదితుడు ఒక్కసారిగా నివ్వెర పోయాడు. దాదాపుగా 15 వేల రూపాయల మెటీరియల్ పై అధనంగా షుమారుగా 3 వేల రూపాయల వరకు వేసినట్లు భాదితుడు లబోదిబో అన్నాడు. తీరా బిల్లు ఇవ్వమంటే లేదంటూ సమాధానం వచ్చేసరికి ఒక్కసారిగా ఖంగుతిన్నాడు. ఈవిషయాన్ని స్థానికుల ద్వారా పలువురికి తెలియజేస్తే బిల్లులు లేకుండా ,జియస్టీ చెల్లించకుండా వ్యాపారాలు చేస్తున్నట్లు నిర్ధారణ జరిగింది. ఈ విషయమై స్థానికంగా ఉన్న షాపు యజమానికి పాత్రికేయులు ఫోన్ ద్వారా సమాచారం అడిగి తెలుసుకుంటే వాస్తవంగా దమ్మపేట లో ఉన్న షాపుకు జియస్టీ బిల్లులేదని, అవసరమైతే సత్తుపల్లి లో ఉన్న తన వేరే షాపు పేరుతో బిల్లు ఇవ్వమంటే ఇస్తామంటూ బుకాయించాడు. సేల్‌టాక్స్ అధికారులు ఉన్నారా...? లేరా..? అనే అనుమానాలు స్థానికులను వేధిస్తున్నాయి.




**జియస్టీ ఒక చోట - బ్లాక్ వ్యాపారం మరొక చోట**

సత్తుపల్లి లో ప్లైవుడ్ షాపును ఇదే పేరుతో నడుపుతూ, అదే జియస్టీ నంబరుతో దమ్మపేటలో మరొక షాపు ద్వారా వ్యాపారాలు కొనసాగిస్తూ ప్రభుత్వాదాయానికి గండి కొడుతూ అధికారులను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ఈ తరహా వ్యాపారాలు ఇక్కడ ఒక్కచోటే కాదు, మరెన్నో కేంద్రాల ద్వారా లక్షల్లో టర్నోవర్ చేస్తున్నట్లు సమాచారం. దీని ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం రాకపోగా ప్రజలను అతి సునాయాసనంగా మోసం చేస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీనిపై సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకొని దమ్మపేటలో ఉన్న అన్ని వ్యాపార దుకాణాల వద్ద జియస్టీ అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి కస్టమర్‌కు పక్కాగా స్టాంపు వేసిన షాపు బిల్లులు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

**లేబర్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ కరువు**

వర్తక వ్యాపారాల కేంద్రాలలో మైనర్ బాలికలు, బాలురు పనివార్లుగా ఉంటున్నగానీ, లేదా ప్రభుత్వ సెలవు దినాల్లో వ్యాపారాలు చేస్తున్నాగానీ పట్టించుకోవాల్సిన కార్మిక చట్టాలు , అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారు. వేల రూపాయలు ప్రభుత్వం ద్వారా జీతాల రూపంలో ప్రతినెలా తీసుకుంటున్నారే తప్ప వారి వలన , వారి విధినిర్వహణ వలన ప్రభుత్వానికి ఎటువంటి ఆధాయ్ం లేదని , పైగా నెలసరి మామూళ్ళకు అలవాటు పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**వ్యాపార దుకాణాలలో కనిపించని తనిఖీలు ,ఆడిట్ లు**

నిత్యం లక్షల రూపాయల వ్యాపారాలు సాగిస్తూ అధిక ధరలతో ప్రజలను దోచుకుంటున్న వ్యాపారాలపై, వ్యాపార దుకాణాలపై కనీస తనిఖీలు , ప్రభుత్వ అడిట్ లు కనుమరుగయ్యాయి. ఏ సరుకులు ఎంత బిల్లులతో దిగుమతులు చేస్తున్నారో సక్రమంగా రికార్డులు మెయింటెనెన్స్ ఉండదు. తిరిగి వాటిని వినియోగదారులకు ఎంత వరకు విక్రయిస్తున్నారో డైలీ రిపోర్టు, లెడ్జరు, ఖాతాలు మెయింటినెన్స్ ఉండదు. తూకాల వ్యాపారాలు చేసే వారి విషయానికి వస్తే అసలు చెప్పే ప్రసక్తే లేకుండా పోతుంది. ఇన్ని అరాచక అక్రమ వ్యాపారాలు కొనసాగుతున్నాగానీ సంబంధిత శాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారంటే నెలసరి మామూళ్ళు ఏ రేంజ్ లో అధికారులకు అందుతున్నాయనేది ప్రభుత్వ పాలకులు ఒక్క సారి అధికారులపై దృష్టి సారిస్తే , తీగలాగితే డొంకంతా కదిలే అవకాశాలు లేకపోలేదు.

# ఉపాధి హామీలో అంతులేని.. అవినీతి

- పక్కదారి పడుతున్న లక్షలాది రూపాయలు
- సిబ్బందికి కాసులు కురిపిస్తున్న పథకం
- పనిచేయకుండానే మస్టర్లు
- జాబ్ కార్డుల పేరిట దోపిడి
- చోద్యం చూస్తున్న అధికారులు

**చర్ల, ప్రభాతవార్త :**
నిరుపేద రైతు కూలీలకు పనిలేని రోజుల్లో పస్తులు ఉండకుండా వారికి పని దినాలు కల్పించి నిరుపేదల జీవనానికి భరోసా కల్పించాలని ఎంతో దూరదృష్టితో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన ఉపాధి హామీ పథకం కొందరికి కాసులు కురిపిస్తుంది. నిరుపేదల నోటి కాడ కూడుకు కక్కుర్తి పడుతున్న ప్రబుద్ధుల వలన పథకం పక్కదారి పట్టి అబాసుపాలవుతుంది. పథకంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకుని తమ జేబులు నింపుకుంటున్నారు. చర్ల మండలంలో ఉపాధి హామీ పథకంలో జరగుతున్న అవకతవకలపై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం ... చర్ల మండలంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నిరుపేదలు సుమారు పదివేలమంది వరకు జాబ్‌కార్డులు పొంది ఉన్నారు. వీరిలో ఎక్కువగా గిరిజన ఎస్సీ, బీసీ కులాలకు చెందిన వారే అధికంగా ఉన్నారు. ఈజీఎస్ అధికారుల లెక్కల ప్రకారం మండల వ్యాప్తంగా ఉన్న 26 పంచాయతీలలో నాలుగు వేల మంది వరకు వంద రోజుల పనికి వస్తున్నారు. వీరిలో సైతం వంద రోజుల పని దినాల్లో పాల్గొనే వారు కూడా తక్కువే జాబ్‌కార్డులు ఉండి పనులకు రాని వారు అధికంగా ఉండడంతో అధికారులకు, సిబ్బందికి కాసుల పంటగా మారింది. పథకంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకుని కొందరు ప్రబద్ధులు అందిన కాడికి దండుకుంటున్నారు.

**-పనిచేయకుండానే మస్టర్లు**

ఉపాధి హామీ పథకంలో పనిచేయకుండానే టెక్నికల్ సిబ్బంది మస్టర్లు వేస్తున్నారు. గ్రామంలో జాబ్‌కార్డు కలిగి ఉండి పనికి రాని వారితో మిలాఖత్ అయ్యి ఈ తతంగం చేస్తున్నారు. పనులు ప్రారంభం అయిన దగ్గర నుంచి అందుబాటులో ఉండాల్సిన పంచా యతీ సెక్రటరి, టెక్నికల్ సిబ్బంది లేకుండానే తూ.. తూ .. మంత్రంగా పనులు సా గిస్తున్నారు. తమ కు అను కూలమైన వ్యక్తి (మేట్)గా పెట్టుకుని ఆయన ద్వారానే మస్టర్లు వేస్తూ కొలతల్లో తేడా చూపిస్తూ పనులు చేయిస్తున్నారు. అటువంటి ఘటనలే తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఓ ప్రైవేటు వ్యక్తి తన చేతివాటం ప్రదర్శించి లక్షలాది రూపాయలు స్వాహా చేసిన సంఘటన మండల పరిధిలోని గొంపల్లి గ్రామపంచాయతీలలో ప్రజలు ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పనిదినాలు చేయడానికి 235 జాబ్‌కార్డులు కలిగి ఉన్నారు. వీరిలో 120 జాబ్‌కార్డులకు చెందిన కుటుంబాల వరు 80 రోజులుగా వివిధ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం అదికారులు నిర్దేశించిన ప్రాంతంలో పనులు చేస్తున్నారు. వీరిని పర్యవేక్షించాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉండగా ఇదే గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు వ్యక్తి తనను అధికారులు కూలీలకు సంబంధించిన స్టర్లు వేయమని పుర మాయించారని వారిని నమ్మించి పని మస్టర్లు వే యడం లాంటి ప నులు చేస్తూ టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లను తన గుప్పిట్లో ఉంచుకుని తప్పుడు కొలతలతో తన కుటుంబసభ్యుల పేర్లపై ఎక్కువగా నమోదు చేయడం మిగతా సభ్యులపై తక్కువగా నమోదు చేసి లక్షలాది రూపా యల స్వాహా చేశాడని ఉపాధి హామీ కూలీలు ఆరోపి ంచారు. పను లు చేయ కుండానే ఎకౌం ట్‌లో డబ్బులు పడు తున్నాయని కూలీ లు ప్రశ్నిస్తున్నారు.


**-కొత్తపల్లి చెరువులో తప్పుడు కొలతలతో మస్టర్లు**

ఉపాధి హామీ పథకంలో మేటు వ్యవస్థను ప్రభుత్వం తొలగించినా తనను అధికారులు మేటుగా నియమించారని ఉపాధి హామీ కూలీలను తప్పుదోవ పట్టించి అధికారుల అండదండలతో సుమారు రూ.3లక్షల స్వాహాకు ప్రైవేటు వ్యక్తి కారకుడ య్యాడని గొం పల్లి గ్రామా నికి చెందిన ఉపాధి హా మీ కూ లీలు ఆరో పిస్తున్నారు. తాము గత కొన్ని రోజులుగా కొత్తపల్లి చెరువులో పనులు చేస్తున్నామని, మేటుగా చెప్పుకునే వ్యక్తి తను ఇష్టానుసారంగా తమ కుటుంబాల పేర్లతో (పనులకు రాక పోయినా) తన సన్నిహితుల పేర్లను మస్టర్లు వేయించుకోవడమే కాకుండా టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా కూలీలు లేని సమయంలో తప్పుడు కొలతలు వేసుకుని లక్షలాది రూపాయల స్వాహాకు కారకుడయ్యాడని పనిచేసిన తమకు తక్కువ నగదు వచ్చేలా అధికారులను తప్పు దోవ పట్టించాడని ఉపాధి కూలీలు ఆరోపించారు. ఉపాధి హామీ పథకంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఆడిట్ చేపడుతున్న వ్యవస్థలో ఉన్న లోపాలను ఆసరా చేసుకుని సొమ్ములు కాజేస్తున్నారు. ఆడిట్ సమయంలో లోపాలు బహిర్గతం అయినా పెద్దగా పట్టించుకోకుండా తూ .. తూ .. మంత్రంగా ఆడిట్ నిర్వహించడం ఉపాధి హామీ పథకం అధికారులకు సిబ్బందికి కాసుల పంటగా మారింది.

**-విచారించి చర్యలు తీసుకుంటాం -ఏపీఎం సాంబశివరావు**

ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకలపై ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఇన్‌చార్జ్ ఏపీవో సాంబశివరావు వివరణ కోరగా గొంపల్లి గ్రామ పంచా యతీకి చెందిన ఉపాధి హామీ కూలీలకు చెం దిన అవ కతవకలపై ఎం పీడీవో కే. ఈదయ్య ఆదేశాల మేరకు పూర్తి విచారణ జరిపి తగు చర్యలు చేపడతామని ప్రైవేటు వ్యక్తిని నియమించిని అదికారులపై చర్యలు తీసుకుంటామని ఉపాధి హామీ పథకం పనులలో తప్పుడు మస్టర్లు తప్పుడు కొలతలపై పూర్తి విచారణ జరిపి న్యాయంగా పనులు నిర్వర్తించిన కూలీలకు తగిన న్యాయం చేస్తామని అధికారులను తప్పుదోవ పట్టించి లక్షల రూపాయలు స్వాహా చేసినట్లు తేలితే అట్టి వ్యక్తి వద్ద నుంచి రికవరీ చేయడమే కాక క్రిమినల్ చర్యలు చేపడతామని అన్నారు.





తప్పుడు మస్టర్లను చూపిస్తున్న కూలీలు

# హ్యాట్రిక్ సాధించిన బీకేసీసీ..

**హైదరాబాద్ ఏఎంసీ టోర్నమెంట్‌లో సత్తాచాటిన కొత్తగూడెం క్రికెట్ క్లబ్ జట్టు...**

**- అందరితో ఔరా అనిపించుకుంటున్న బాలుర టీమ్...**





**కొత్తగూడెం స్పోర్ట్స్, మే 30 - ప్రభాతవార్త:**
అందరినీ ఉర్రూతలూగించే క్రికెట్ ఆట అంటే ప్రతీ ఒక్కరికీ ఇష్టమే... ఎన్ని పనులున్నా కానీ మానేసి క్రికెట్ మ్యాచ్ వచ్చిందంటే టీవీలకు అతుక్కుపోతుంటారు... అలాంటి క్రికెట్ ఆటలో సత్తా చాటుతూ తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్నారు బీకేసీసీ జట్టు... గ్రౌండ్ ఏదైనా సరే... ప్లేస్ ఎక్కడైనా సరే... గెలిచేది మాత్రం మేమేనంటూ తమ బ్యాటింగ్, బౌలి ంగ్.. ఫీల్డింగ్‌తో నిరూపిస్తున్నారు... వారి ప్రతిభను చూసిన ప్రత్యర్థి జట్లు, సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లు, క్రికెట్ అభిమానులు ఔరా...! అంటున్నారు.

హైదరాబాద్ ఏఎంఎస్ స్పోర్ట్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో బీకేసీసీ జట్టు హ్యాట్రిక్ సాధించింది. మొదటి మ్యాచ్‌లో ఎంఐఆర్ ఏఎల్ఐ సీఏ పై బీకేసీసీ జట్టు విజయంసాధించారు. 30 ఓవర్లలో మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎంఐఆర్ అలి సీఏ 13.2 ఓవర్లకు 55 పరుగులు చేసి ఆలౌట్ అయింది. తర్వాత బ్యాటింగ్ చేసిన బీకేసీసీ జట్టు 4.4 ఓవర్లలో 56 పరులు చేసి విజేతగా నిలిచారు. జట్టులో ఉన్న సాయిసాకేత్ 24 పరులు, మణిధర్ 18 పరులు తీశాయి. సాయిసాకేత్ 3 వికెట్లు, నికిత్ 3 వికెట్లు సాధించారు.

రెండవ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ 26.1 ఓవర్లకు 118 పరుగులు చేసి ఆల్‌అవుట్ అయ్యారు. తర్వాత బ్యాటింగ్ చేసిన బీకేసీసీ జట్టు 13.2 ఓవర్లకే 119 పరులు చేసి ఘన విజయం సాధించారు. ఈ జట్టులో మణిధర్ 50 పరులు (నాట్ అవుట్), రిశిక్ 49 (నాట్ అవుట్)గా నిలిచారు. తనిష్క్ 3 వికెట్లు, రెండు క్యాచ్‌లు చేజిక్కించుకున్నారు.

గురువారం జరిగిన మూడవ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వీజే క్రికెట్ అకాడమీ జట్టు 30 ఓవర్లకు 164 పరు గులు చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన బీకేసీసీ జట్టు 27 ఓవర్లకే లక్ష్యాన్ని చేదించి 165 పరులు తీశారు. సాయిసాకేత్ 53 పరుగులు (నాట్‌అవుట్, తనిష్క్ 20 పరుగులు చేర్చుశారు. నిఖిత్ రెండు వికెట్లు తీశాయి. మూడు మ్యాచ్‌లలో ఘన విజయం సాధించిన బీకేసీసీ జట్టు క్వార్టర్స్‌కు అర్హత సాధించారు. భద్రాద్రి కొత్త గూడెం క్రికెట్ టీమ్ బ్యాటిం గ్‌లో, బౌలింగ్‌లో, ఫీల్డిం గ్‌లో అద్భుతమైన ఆటను ప్రదర్శించారు. కోచ్ సాయి నిరంజన్ ఆధ్వర్యంలో రిత్విక్ రెడ్డి కెప్టెన్ జట్టు సభ్యు లు అవిష్, రాంసాగర్, రిశిక్ కుమార్ (గను) మంచిగా రాణిస్తున్నారు.

**- మంచితనానికి మారుపేరు కోచ్, నిర్వాహకుడు మణితేజ...**

గత ఐదు సంవత్సరాల నుంచి క్రికెట్ అకాడమీని ఏర్పాటు చేసి ఏఎంఎస్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. తన స్నేహితులతో కలిసి ఈ క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులను కూడా మోటివేట్ చేస్తూ క్రీడలో మెళకువలు నేర్పిస్తున్నారు. వేరే టీమ్ వారు అయినా సరే అందరితో కలిసిమెలిసి ఉంటూ వారు విజయాలు సాధించేలా చూస్తున్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి కల్పిస్తున్నారు. తన సొంత ఖర్చులతో వాహనాల్లో క్రీడాకారులను పంపిస్తున్నారు. అందరి మన్ననలు అందుకుంటున్నారు. ఐదు సంవత్సరాల నుంచి టోర్నమెంట్ నిర్వహిస్తున్న మణితేజ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు. ఈ టోర్నమెంట్‌కి 25 టీములు వచ్చాయి.

# నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు లొంగుబాటు

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, మే 30 - ప్రభాతవార్త:**
నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిష్టారం పీఎస్ చింతగుప్ప గ్రామానికి చెందిన గంగా అలియాస్ రాకేష్, అతని భార్య గంగి అలియాస్ సునీతలు సీఆర్‌పీఎఫ్ 81 బెటాలియన్, 141 బెటాలియన్, జిల్లా పోలీసుల ఎదుల లొంగిపోయారని అన్నారు. మడకం గంగా అలియాస్ రాజేష్ 2009 సంవత్సరంలో మిలీషియా దళ కమాండర్ అయిన ఎర్రా సమక్షంలో మావోయిస్టు పార్టీలో చేరారు. మిలీషియా సభ్యుడిగా పనిచేసిన అనతరం 2014 వరకు హరిభూషణ్ ప్రొటెక్షన్ టీంకు బదిలీ చేశారు. 2014లో ఏరియా కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది మణుగూరు ఏరియా ఎల్‌జీఎస్ కమాండర్‌గా ఇపపటి వరకు కొనసాగాడు. నిషేదిత మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుల వేదింపుల కారణంగా, లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు జిల్లా పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా పోలీసులుకల్పింస్తున్న పునరావాసం, సౌకర్యాలకు ఆకర్షితుడై లొంగిపోవడం జరిగింది. మడవి గంగి అలియాస్ సునీత 2011లో చర్ల మిలీషియా కమాండర్ అయిన పోడియం జయరాం సమక్షంలో నిషేదిత మావోయిస్టు పార్టీలో చేరి 2013 వరకు చైతన్య నాట్యం మండలిలో సభ్యురాలిగా పనిచేసింది. అనంతరం 2013 నుంచి 2013 సంవత్సరం వరకు చర్ల ఏరియా మిలీషియా సభ్యురాలిగా పనిచేసింది. అనంతరం 2014 నుంచి హరిభూషణ్ ప్రొటెక్షన్ టీంలో చేరి 2018లో మడకం లింగాను వివాహమాడింది. తర్వాత ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది ఇప్పటి వరకు నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీలో కొనసాగింది. నిషేదిత సీపీఎం మావోయిస్టు పార్టీ అనుసరిస్తున్న సిద్దాంతాల పట్ల విస్తు చెంది లొంగిపోయినట్లు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 17 మంది మావోయిస్టులు లొంగిపోవడం జరిగిందని, ఇందులో నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు డిప్యూటీ కమాండర్లు, ఐదుగురు ఏరియా కమిటీ సభ్యులు, ఐదుగురు దళ సభ్యులు, ఐదుగురు మిలీషియా సభ్యులు లొంగిపోవడం జరిగిందని అన్నారు. లొంగిపోయి సాధారణ జీవనంగడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా కానీ, స్వయంగా కానీ తమ సమీపంలోని పోలీసు స్టేషన్‌లో కానీ, జిల్లా ఉన్నతాధికారులను కానీ సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందించాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలు అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుం దని చెప్పారు. భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, బెటాలియన్ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# తలసేమియా చిన్నారులు ఆదర్శవంతంగా ఎదగాలి

**క్రమం తప్పకుండా మందులు వాడుతూ రక్తం ఎక్కించుకోవాలి**

**సంకల్ప సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్ ఖర్గే**



**కార్పొరేషన్, మే 30, ప్రభాతవార్త:**
సమాజంలో ఎదిగేందుకు తలసేమియా చిన్నారులు లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని అధిగమించి ఆదర్శవంతంగా నిలవాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ప్రముఖ వైద్యులు రాజేష్ గార్గే అన్నారు. గురవారం ఖమ్మంలోని రితన్య ఆసుపత్రిలో గల తలసేమియా డే కేర్ సెంటర్‌లో తలసేమియా చిన్నారులు, వారి తల్లిదండ్రులతో సమావేశం అయ్యారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లి చదువుకోవాలి అని సూచించారు. చిన్నారులు చదువుకోవడం ద్వారా వారిలో నైపుణ్యాలతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు చిన్నారులను చదివించాలని అన్నారు. చిన్నారులకు సంకల్ప సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటుందని వ్యాది పట్ల ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని, రక్తం హెచ్‌బి 10శాతం తగ్గకుండా చూసుకోవాలని అన్నారు. బోన్ మ్యారో చికిత్స చేయించుకున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. దాతల సహకారంతో చిన్నారులను కాపాడుకోగలుగుతున్నామని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబాలకు చెందిన తలసేమియా చిన్నారుల చదువులకు దాతల సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.నారాయణమూర్తి, సంస్థ బాద్యులు, పి.రవిచందర్, పి.అనిత, పి.పావని, పి.ఉదయ్‌భాస్కర్, ఎన్.ఉపేందర్ పాల్గొన్నారు.




# ఒకే వేదికపై 165 జంటలకు వివాహం

- అత్యంత అంగరంగ వైభవంగా సామూహిక వివాహ మహోత్సవం
- అన్నారం గ్రామంలో చూడచక్కనైన వేడుక
- శ్రీ చిన్నజీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో పెళ్లిళ్లు
- దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో వివాహ మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 30 :*

మణుగూరు మండలం అన్నారం గ్రామంలో శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో, వికాస తరంగిణి, దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో గురువారం అత్యంత అంగరంగ వైభవంగా ఆదివాసీల సామూహిక వివాహ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఒకే వేదికపై 165 మంది జంటలకు వివాహం చేసుకున్నారు. నూతన వధూవరులందరికీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయన రామానుజస్వామివారు పట్టువస్త్రాలు, మట్టెలు, మంగళ సూత్రాలు, శ్రీరామచంద్రమూర్తి ప్రతిమను అందజేసి ప్రత్యేక పర్యవేక్షణలో పెళ్లిళ్లు జరిపించారు. పత్యేకంగా ఏర్పాటుచేసిన కళ్యాణ మండపాలను కొబ్బరిమట్టలు, మామిడి తోరణాలతో అలంకరించి ఒకే వేదికపైన చూడచక్కని పెళ్లి వేడుక జరిపించడంతో 165 జంటలు ఒక్కటయ్యారు. అనంతరం సూమారు 10వేల మందికి భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా శ్రీ చినజీయర్ స్వామి మాట్లాడుతూ..ఆదివాసీ



గ్రామాల్లో ప్రజలకు ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించి హిందూ సంప్రదాయాన్ని తెలియజేయాలని గత మూడు రోజులుగా ఆహారం తీసుకోకుండా మంచినీరు మాత్రమే తీసుకుంటూ ఈ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. 165జంటల కళ్యాణానికి ఒకొక్క జంటకు సుమారు రూ.60వేల ఖర్చు



వచ్చిందని, దీనికి సహకరించిన ప్రతిఒక్కరికి మంగళశాసనాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సహకరించిన ప్రతిఒక్కరికి దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో లేబర్ ఆఫీసర్‌కు వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 30 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులు గురువారం మణుగూరు లేబర్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సురేందర్, అవినాష్, సందీప్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## రెస్ట్‌షెల్టర్ ఏర్పాటుచేయాలి

- ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సివిల్ అధికారులకు వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 30 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కూనవరం రైల్వేగేటు సమీపంలో సింగరేణి సివిల్, రైల్వే కాంట్రాక్టు కారినమకుల కోసం రెస్ట్‌షెల్టర్ ఏర్పాటుచేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం ఏరియా సివిల్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగోత్ మంగీలాల్, వి.శంకర్, పి.రామకృష్ణ, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు

- మణుగూరు సీఐ సతీష్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, మే 30 :*



నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠినచర్యలు ఉంటాయని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలం పగిదేరు శాంతినగర్ గ్రామంలో ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో వ్యవసాయశాఖ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు రైతులకు అంటగడితే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఎంతటివారైనా ఉపేక్షించబోమని అన్నారు. అనుమతులు లేకుండా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఏవో రామశివరావు తెలిపారు. ఈ తనిఖీలలో భాగంగా తౌలుత స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి పాలన

- తెలంగాణ కొత్తలోగోను తయారు చేయడం దురదుష్టకరం
- కేసీఆర్ పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి
- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



*మణుగూరు, ప్రభాతవార్త, మే 30 :*

పదేళ్ల కేసీఆర్ పాలనతో పోటీపడలేక తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి పాలన చేస్తున్నారని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయం(తెలంగాణ భవన్) నందు విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ అంటేనే చారిత్రాత్మక చార్మినార్ కట్టడం, కాకతీయ శిలాతోరణమని అన్నారు. ఈ రెండూ లేకుండా తెలంగాణాకు కొత్త లోగోను తయారుచేయడం అత్యంత దురదుష్టకరమన్నారు. టీఎస్‌ను టీజీగా మార్చినంత మాత్రాన రేవంత్‌రెడ్డి తెలంగాణాకు ఒరగబెట్టిన మేలేమీ లేదని అన్నారు. తెలంగాణ సాధించడం కోసం ఏనాడూ పోరాటం చేసి ఎరుగని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ సాధన ఆకాంక్షలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ మూలాలు, కీర్తిపతాకాలు మరిచి పాలన చేయడం దారుణమని అన్నారు. కేవలం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని భవిష్యత్ తరాలు మర్చిపోవాలని కుట్రతో రాష్ట్ర లోగోను మార్చుతున్నాడని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరును ఎండగట్టారు. ఎప్పటికీ తెలంగాణ ప్రజలు కేసీఆర్ ప్రజారంజక పాలనను, అభివృద్ధిని మర్చిపోరని ఆయన తెలిపారు.

## సమాచారం మాకు-బహుమతి మీకు

*అశ్వాపురం,మే30,ప్రభాతవార్త.*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్‌రాజు ఆదేశాలమేరకు రివార్డులు ప్రకటించిన మావోయిస్టుల వివరాలతో కూడిన సమాచారం మాకు-బహుమతి మీకు నినాదంతో కూడిన ఫ్లెక్సీలను బుధవారం అశ్వాపురం పోలీసులు సీతారామపురం మొండికుంట గొందిగూడెం అశ్వాపురం మిట్టగూడెం మల్లెలమడుగు గ్రామాలలో అంటించారు.సమాచారం ఇచ్చినవారి పేర్లను గోప్యంగా వుంచుతామని,సంఘ విద్రోహశక్తుల పేర్లను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని పోలీసులు తెలిపారు.

## మొండికుంట డ్రైనేజీ పనులను పదిరోజుల్లో పూర్తిచేస్తా

-ఆర్ అండ్ బి అధికారుల సమక్షంలో ఒప్పుకున్న కాంట్రాక్టర్

*అశ్వాపురం,మే30,ప్రభాతవార్త.*

మొండికుంట డ్రైనేజీ పనులను పదిరోజులలో సక్రమంగా పూర్తిచేస్తానని కాంట్రాక్టర్ నాగిరెడ్డి ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వర్‌రావు ఏఈ రాంబాబు సమక్షంలో ఒప్పుకున్నాడు.డ్రైనేజీ నిర్మాణ పనులపై వార్త పత్రికలో పలుమార్లు ప్రచురించడం,గ్రామస్తులకు కాంట్రాక్టర్ సరియైన సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు డ్రైనేజీ పనులను పరిశీలించాలని బుధవారం ఆర్ అండ్ బి అధికారులను పిలిపించారు.గత యేడాది వర్షాకాలంలో ప్రారంభించిన డ్రైనేజీ పనులు మళ్లీ వర్షాకాలం వస్తున్నా ఇంతవరకు పూర్తికాలేదని,జేసీబీతో డ్రైనేజీ కాలువ తీసేటప్పుడు సమీప గృహాల మిషన్ భగీరథ పైప్‌లైన్లు తెగిపోయినా నేటివరకు కనెక్షన్లు ఇవ్వలేదని,డ్రైనేజీ మధ్యలోవున్న ఏడు విద్యుత్ స్థంభాలను సరిచేసి వేస్తే వారంరోజుల్లో పనులు పూర్తవుతాయని ఇక్కడి పనులు పూర్తిచేయకుండా రహదారి పనులు చేపడుతున్నాడని అధికారుల సమక్షంలో కాంట్రాక్టర్‌తో వాగ్వివాదానికి దిగారు.విద్యుత్ అధికారులు కరెంటు స్తంభాలను సరిచేసినపుడు మిగతాపనులు పూర్తి చేస్తానని కాంట్రాక్టర్ కారులో ఉడాయించేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు ఆయనను కారులోనుండి బయటకు లాగి సరియైన సమాధానం చెప్పేంతవరకు వదలబోమని అధికారుల సమక్షంలో స్పష్టం చేశారు.పనులు చేయాల్సిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వెళ్లడమేంటని అధికారులు ప్రశ్నించడంతో తగ్గిన కాంట్రాక్టర్ పదిరోజుల్లో ప్రైవేటు విద్యుత్ వర్కర్లతోనైనా పనులు పూర్తి చేస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడంతో కాంట్రాక్టర్ గ్రామస్తుల మధ్య వివాదం ముగిసింది.కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరివల్ల మొండికుంట మెయిన్‌రోడ్డు సమీపంలోని దుకాణాల యజమానులు ఇబ్బందులు పడుతున్నారని,నష్టపోతున్నారని,పదిరోజుల్లో పనులు పూర్తికాకపోతే పరిస్థితులు తీవ్రంగా వుంటాయని గ్రామస్తులు హెచ్చరించారు.కాంట్రాక్టర్‌ను నిలదీసినవారిలో తుక్కాని రాంరెడ్డి నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూద న్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండబత్తుల ఉపేందర్ కోట బిక్షంరెడ్డి యానాల మల్లారెడ్డి సింగం సత్యనారాయణ వున్నారు.



## కార్పొరేట్, ప్రైవేటు ఫీజుల దోపిడిని నియంత్రించాలి

### -పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్



*ఖమ్మం విద్యావిభాగం, మే 30, (ప్రభాతవార్త):*
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక నగరంలోని రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు దుయ్యబట్టారు. ఎల్‌కేజీ నుండి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్నో, ఈటెక్నో, ఐఐటి పేర్లతో తోక పేర్లను తగిలించి బోర్డులను ఏర్పాటు చేసి యదేచ్ఛగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించడం కోసం టెస్టులు పెడుతూ అడ్మిషన్లు బహిరంగంగా నమోదు చేస్తున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు నమోదు చేసి విద్యా సంస్థలలోనే పాఠ్యపుస్తకాలు అమ్మకాలు మొదలుపెట్టి విద్యాసంస్థల్లోనే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజుల వివరాలను బోర్డులు ఏర్పాటు చేసి బహిరంగ పర్చాలని నిబంధన ఉన్న తుంగలో తొక్కుతున్నారు. స్కూలు ఫీజులు, అడ్మిషన్ ఫీజులు, బస్ ఫీజులు, హాస్టల్ ఫీజులు దోపీ ఫీజులతో పాటు రకరకాల ఫీజుల పేరుతో డబ్బులు దండుకుంటున్న కనీసం అధికారులు పట్టించుకోని దుస్థితి నెలకొందన్నారు.

## విద్యార్థిని అదృశ్యం

*తల్లాడ, మే 30, (ప్రభాతవార్త*
డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పరీక్ష వ్రాయడం కోసం వెళ్ళి జాడ కనిపించకపోవడంతో తండ్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అన్నారుగూడెంకు చెందిన సుదా ఊహ ఖమ్మంలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతూ గురువారం పరీక్ష వ్రాయడం కోసం తండ్రి తన ద్విచక్ర వాహనంపై తల్లాడ బస్టాండ్‌లో బస్సు ఎక్కించగా ఆమె సాయంత్రం వరకు తిరిగి రాకపోవడం, ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి

*లక్ష్మీదేవిపల్లి, మే 30 - (ప్రభాతవార్త):*
బైక్‌పై వెళ్తున్న యువకుడిని వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టిన ఘటనలో అక్కడికక్కడే మృతి చెందాడు. పాల్వంచలోని గట్టాయిగూడెంకు చెందిన శెట్టి తరుణ్ (22) తన స్కూటీపై ఇల్లెందులో ఉన్న స్నేహితులను కలిసేందుకు బయల్దేరాడు. ఈ క్రమంలో అనిశెట్టిపల్లి గ్రామం సమీపంలో వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న లక్ష్మీదేవిపల్లి పోలీసులు అకకడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాపునత చేస్తున్నారు.

## నిద్రమత్తులో ఇంటిపై నుంచి పడి వ్యక్తి మృతి

*పాల్వంచ క్రై, మే 30- (ప్రభాతవార్త):*



మద్యం మత్తులో రాత్రి సమయంలో ఇంటి డాబాపై పడుకుందామని వెళ్లిన వ్యక్తి నిద్రమత్తులో కిందపడి మృతి చెందిన సంఘటన పాల్వంచ మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... చుంచుపల్లి మండలం కొమరం భీం కాలనీకి చెందిన సర్వయ్య అనే వ్యక్తి తన చెల్లి ఇంటికి పాల్వంచలోని లక్ష్మీదేవిపల్లికి వెళ్లాడు. అక్కడే రాత్రి ఉండటంతో భోజనం తర్వాత వారి పక్కిల్లు అయిన చిన్నప్ప ఇంటి స్లాబ్‌పైన నిద్రించడానికి వెళ్లాడు. తాగిన మైకంలో రాత్రి ఇంటిపైనుండి కింద పడిపోయాడు. రాత్రి 11 గంటల సమయంలో కుటుంబ సభ్యులు చూసి గాయాలపాలైన సర్వయ్యను పాల్వంచ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సర్వయ్య మృతి చెందాడు. పాల్వంచ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్టు తమ్మిశెట్టికి ఇల్లందు ప్రెస్‌క్లబ్ ఘన నివాళి



*ఇల్లందు,అర్బన్,మే, (ప్రభాతవార్త30:*
గత కొన్నేళ్ళుగా పత్రికా రంగంలో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయుడు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (45)అనారోగ్యంతో మృతిచెందారు.అయన మృతివార్త విన్న ప్రెస్‌క్లబ్ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.కామేపల్లి మండలం,ఎర్రబోడు మణిక్యారం వడ్డెరగుంపులోని అయన స్వగృహంలో ఉన్న వెంకటేశ్వర్లు మృతదేహాన్ని ఇల్లందు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జాతీయ ప్రెస్ కౌన్సిల్ సభ్యుడు గుర్రం రాజేష్ నేతృత్వంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు సందర్శించిపూలమాల వెసినివాళిలర్పించారు.వారి కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సంతోష్,మాటేటి మధు,కొత్త వెంకటేశ్వర్లు,విజ్ఞన్,బండారి శేఖర్,సంపత్,రవి,తదితరులు ఉన్నారు.ఇదిఇలా ఉండగ పత్రికా రంగంలో అనేక ఏళ్ళుగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు మృతి ప్రజలకు తీరనులోటు అన్నారు.అయన మృతిపట్ల ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి యాకుబ్‌షావలి సంతాపం వ్యక్తం చేశారు.

## ముగిసిన వేసవి క్రీడా శిక్షణా శిబిరం



*రుద్రంపూర్, మే 30 - (ప్రభాతవార్త):*
సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగిసింది. గత నెల 20వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ఈ శిక్షణా శిబిరాలు గురువారంతో ముగిశాయి. ఈసందర్భంగా రుద్రంపూర్ ఆర్‌సిఓఏ క్లబ్‌లో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. క్రీడా దుస్తులు అందించారు. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో ఈ ఏడాది వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా 18 సంవత్సరాలలో పు బాలబాలికలకు, ఉద్యోగుల పిల్లలకు ఈ శిభిరాలను నిర్వహించామన్నారు. చిన్నారులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, హానరబుల్ సెక్రటరీ శ్రావణ్‌కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ గట్టయ్య, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సాగర్, శ్రీనివాసరెడ్డి, అజ్మీరా మహేష్‌లు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*పాల్వంచ క్రైం, మే 30 - (ప్రభాతవార్త):*
భార్య కాపురానికి రావడం లేదని మద్యం మత్తులో ఉన్న వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి... అశ్వాపురం మండలం గొందిగూడెంకు చెందిన కొమరం పెదగంగరాజు కుమారుడు కొమరం రాము (32)కు తొమ్మిదేళ్ల క్రితం పాల్వంచ మండలం కారెగట్టుకు చెందిన యువతి అరుణతో వివాహం జరిగింది. తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు రావడంతో అరుణ పాల్వంచలోని తన పుట్టింటికి వచ్చింది. దీంతో తన భార్య కాపురానికి రావడం లేదని మనోవేదనకు గురైన రాము తరచూ మద్యం సేవిస్తూ ఇంట్లో తన భార్య లేకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించేవాడు. ఈ నేపద్యంలో ఈ నెల 29వ తేదీన అరుణ దగ్గరకు వచ్చిన మృతుడు కాపురానికి రమ్మని పిలవగా రాత్రి అయిందని, రేపు ఉదయం వెళ్దామని చెప్పింది. అయితే మద్యం మత్తులో ఉన్న వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన భార్య, ఆమె కుటుంబ సభ్యులకు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 29వ తేదీ రాత్రి మృతిచెందాడు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని, మద్యం మత్తులో ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి తండ్రి పెదగంగరాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. పాల్వంచ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## కోయ్యగూడెం ఓసీని సందర్శించిన కేంద్ర పర్యావరణ బృంద



*ఇల్లందు,అర్బన్,మే, (ప్రభాతవార్త30:*
ఇల్లందు ఏరియా పరిధిలోని కేంద్ర పర్యావరణ పరిరక్షణ బృందం గురువారం సందర్శించారు.ఈ సందర్భంగ కోయ్యగూడెం ఓసీలో స్థానిక అధికారులు చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు.డంప్ యార్డులో మొక్కల పెంపకం,రాక్ టోవాల్,ఇటీసీ,ఎస్‌టీసీ,నీటిని శుద్ధి చేసే పద్ధతిని పరిశీలించారు. అనంతరం వ్యూపాయింట్ నుంచి ఓసి పనితీరును గమనించారు.అనంతరం స్థానికి జీఎం జాన్ ఆనంద్‌తోమాట్లాడుతూ,బొగ్గు ఉత్పత్తి రవాణ అంశాలను అడిగి తెలుసుకున్నారు.అయన వెంట శ్రీనివాసు,శివశంకర్,ధనుంజయ్,రాజు,రవికిరణ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు,ఎరువులు సకాలంలో ఇవ్వాలి



*ఇల్లందు,అర్బన్,మే, (ప్రభాతవార్త30:*
రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండనచేశారు.ఈ సందర్భంగ వారు తహశీల్దార్ రవికి వినతిపత్రాన్ని అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.500లబోన్,రైతుబంధు,రుణమాఫీ,కొత్త రుణాల మంజూరీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆవుల కిరన్,ధర్మయ్య,తులిప్యా,వెంకటేశ్వర్లు,ఈర్యా, రవి,లక్ష్మయ్య,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు సమస్యలపై సీతక్కకు వినతి

*ఇల్లందు,అర్బన్,మే, (ప్రభాతవార్త30:*



ఏజెన్సీ నియోజకవర్గమైన ఇల్లందు ప్రాంతంలో నెలకొన్న సమస్యలను మంత్రి సీతక్కకు ఎన్డీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు గురువారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగ ఇల్లందు ప్రాంతంలో బొగ్గు గనుల ఏర్పాటు బొగ్గు ఉత్పత్తి త్వరితగతిన ప్రారంభించాలని,పోడుభూములకు పట్టాలు,బోడు,కొమరారంలను నూతన మండలాలుగా ఏర్పాటు,నిరుద్యోగులకు ఉపాదిఅవకాశాలు కలిపించే పనులు చేపట్టాలని,పేదల సమస్యలను పరిష్కరించలనివక్కా ఇండ్లు,నిరుపేదలకు ఇండ్లసల్లాలు,నకిలి విత్తనాలను అరికట్టడం తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకోని వెళ్ళినట్లు తెలిపారు.ఈ సమస్యలుఅన్ని విన్న మంత్రి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హమీ ఇచ్చారన్నారు.

## పేటలో సిఐటియు 54వ ఆవిర్భావ వేడుకలు

## పోరాట నినాదంతో ఏర్పడిందే సిఐటియు

**అశ్వారావుపేట రూరల్, మే 30 (ప్రభాతవార్త):**

సిఐటియు 54వ ఆవిర్భావ వేడుకలు గురువారం అశ్వారావుపేటలో ఘనంగా జరిగాయి. స్థానిక హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం కోసం ఐక్యత, పోరాట నినాదంతో సిఐటియు ఏర్పడిందని అన్నారు. కార్మిక వర్గాన్ని సమస్యల నుండి కాపాడటం, ఐక్య ఉద్యమాలను అభివృద్ధి, బలోపేతం చేయడంలో సిఐటియు అగ్ర భాగాన నిలిచిందన్నారు. అనునిత్యం కార్మిక వర్గం యొక్క హక్కులు, వేతనాలు మెరుగుపరచడంలో విశేషంగా కృషి చేయడం జరిగిందన్నారు. శ్రామిక వర్గం ప్రాణాలర్పించి సాధించినటువంటి హక్కులు, చట్టాలను పాలక ప్రభుత్వాలు అమలు చేయడం లేదని, సమ్మె



చేసే హక్కును సైతం ప్రశ్నిస్తున్నాయని అన్నారు. పాలకుల విధానాలతో కార్మికులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని పేర్కొన్నారు. సమస్యల సాధనకోసం కార్మికులు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నర్సింహారావు, ఏసు, రాంబాబు, రమేష్, నాగేంద్ర, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## .పంచాయతీ స్థలాల ఆక్రమణ -పట్టించుకోని అధికారులు

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :**

మేజర్ గ్రామపంచాయితీకి ఆధాయ వనరుగా మిగిలిన ప్రధాన స్థలాన్ని పంచాయితీ అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో ఇతరులు కొంతమంది దానిని క్రమేణా ఆక్రమించుకుంటున్నారు. ప్రధాన రహదారికి ప్రక్కనే ఉండటంతో ఎవరికి తోచినంత వారు చుట్టూ ఆక్రమించుకుంటూ కొద్ది కొద్ది గా దానిలో పాగాలు వేస్తున్నారు. ఇది ఇలాగే కొన సాగితే ఊడలు పాతుకున్నట్లు పాతుకు పోయాక కదల్చాలంటే ఎవరి తరం కాదని కొందరు గ్రామపెద్దలు చర్చించుకుంటున్నారు. ఈ స్థలంలో గతంలో వారాంతపు సంతమార్కెట్ ను నిర్వహించేవారు. అప్పుడు ఈ స్థలం యొక్క విస్తీర్ణం వందల గజాలలో ఉంటే ఇప్పుడు అదికాస్తా సన్నగిల్లింది. గతంలో ఈ పంచాయితీ స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు పాలకులు జిల్లా పంచాయితీ అధికారుల నుండి అనుమతులకోసం దరఖాస్తు లు చేసినట్లు సమాచారం. దాదాపుగా 1000 నుండి 1500 గజాల వరకు ఉన్న ఈ పంచాయితీ స్థలంలో చిరు వ్యాపారులకు చిన్నపాటి షాపులు నిర్మించుకోవడానికి లీజుగా ఇచ్చినట్లైతే



పంచాయితీకి ప్రతి నెలా ఆదాయ వనరుగా పనిచేసే అవకాశాలు ఉన్నట్లు గ్రామపెద్దలు సూచిస్తున్నారు. ఇవేమీ పట్టనట్లు పాలకులు, అధికారులు మీనమేషాలు లెక్కిస్తూ కాలాన్ని వృధా చేయడం వలన అటు పంచాయితీకి ఆధాయం రావడం సంగతి అటుంచి, ఉన్న పంచాయితీ స్థిరాస్తిని కాపాడుకోలేక పోతూ నష్టపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. గత 5నెలలుగా పంచాయితీ పాలకవర్గం రద్దు కావడంతో పట్టించుకునే వారే కరువయ్యారు. ఈ విషయం పై కార్యదర్శి ప్రవీణ్ ను వివరణ కోరగా పని భారం ఎక్కువ కావడంతో పట్టించుకోలేక పోతున్నట్లు ఫోన్ ద్వారా వివరణ ఇచ్చారు. కోట్ల రూపాయల విలువైన స్థలంలో షెడ్లు నిర్మించుకునేందుకు నోటీసుల ద్వారా చిరు వ్యాపారులకు కాల్ఫర్ చేసినట్లైతే వారంతట వారే స్వయంగా షెడ్లు ఏర్పాటు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు కొందరు చేతివృత్తుల వారు తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికే చేతివృత్తులకోసం ఆనాడు ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్మాణాలు జరిపిన పక్కా షెడ్లను కొందరు బాహాటంగా ఆక్రమించుకొని వాటిలో నివాసాలు ఉంటూ , ఆదాయాలను గడిస్తున్నారనే విమర్శలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వ షెడ్లలో ఉంటూ స్వంత ఇండ్లను అద్దెకు ఇస్తూ లక్షల్లో ఆదాయాన్ని తమ స్వంతం చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో మండల శాఖాధికారులు పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు స్థానికులనుండి తరచుగా వినిపిస్తున్నాయి. ఇదే తరహాలో పంచాయితీ స్థలంలో కూడా బడా బాబులు లేదా, వారి అనుచర వర్గాలు ఎవరైనా పాగాలు వేస్తే ఈ అధికారులు వారిని తొలగించగలరా..? అనే ప్రశ్నలు భాధ్యత గా ఆలోచించే ప్రతి పౌరుడిని ప్రశ్నిస్తున్నాయి. ఇప్పటికైనా మండలస్థాయి అధికారులు ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ వేడుక



**దమ్మపేట, మే 30 (ప్రభాతవార్త):**

మండల కేంద్రం దమ్మపేటలో గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం కోసం ఐక్యత, పోరాట నినాదంతో సిఐటియు ఏర్పడిందని అన్నారు. కార్మిక వర్గాన్ని సమస్యల నుండి కాపాడటం, ఐక్య ఉద్యమాలను అభివృద్ధి, బలోపేతం చేయడంలో సిఐటియు అగ్ర భాగాన నిలిచిందన్నారు. అనునిత్యం కార్మిక వర్గం యొక్క హక్కులు, వేతనాలు మెరుగుపరచడంలో విశేషంగా కృషి చేయడం జరిగిందన్నారు. శ్రామిక వర్గం ప్రాణాలర్పించి సాధించినటువంటి హక్కులు, చట్టాలను పాలక ప్రభుత్వాలు అమలు చేయడం లేదని, సమ్మె చేసే హక్కును సైతం ప్రశ్నిస్తున్నాయని అన్నారు. పాలకుల విధానాలతో కార్మికులు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ రామకృష్ణ, కోడూరి కృష్ణ, లక్ష్మి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి వేడుకలకు ఆహ్వానం

**దమ్మపేట, మే 30 (ప్రభాతవార్త):**

హనుమజ్జయంతి పురస్కరించుకొని జూన్1వ తేదీన మండల కేంద్రం దమ్మపేటలో వెంచేసి ఉన్న శ్రీ విజయ మహాగణపతి, శ్రీ మర్రి భక్తాంజనేయ స్వామి దేవాలయ మందిరాలలో జరుగు వేడుకకు హాజరు కావాలని ఆలయాల స్థానాధిపతి చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి కోరారు. శనివారం జిసిసి మేనేజర్ సుగ్గల నర్సింహారావు, ఆలయ కమిటి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామివారిక ప్రత్యేక పూజలు, 5వేల నాగవల్లి దళ పత్రాలతో విశేష అర్చన, సహస్ర కుముద పుష్పాలతో పరాశర సంహిత విధానంలో ప్రత్యేక పూజలు జరగనున్నాయన్నారు. అనంతరం ప్రసాదవితరణఉంటుందని సాయంత్రం 4గంటలకు హనుమాన్ శోభాయాత్ర ఉంటుందని భక్తులు అధి క సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## తొలకరిలో పామాయిల్ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**దమ్మపేట, మే 30 (ప్రభాతవార్త):**

తొలకరిలో పామాయిల్ రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయిల్ఫెడ్ అధికారులు పేర్కొన్నారు. తొలకరి వర్షాలు మొదలు కాగానే పొగాకు లద్దెపురుగు, గొంగలి పురుగు గడ్డిపై, ఆయిల్పామ్ ఆకులపై ప్యూపేషన్/కోస్తస్త దశ నుండి రెక్కల పురుగుగా రూపాంతరం చెంది ఆయిల్పామ్, గడ్డి ఆకులపై గుడ్లు పెట్టి లార్వాగా రూపాంతరం చెంది పామాయిల్ ఆకుల పత్రహరితాన్ని గోకి తిని ఆకులను జల్లెడ జల్లెడలా చేసి నష్టపరుస్తుందని, తినేస్తుందని తెలిపారు. 2సంవత్సరాల లోపు వయస్సు గల మొక్కలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని కావున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తొలకరి వర్షాలు మొదలు కాగానే లైట్ల దగ్గర రెక్కల పురుగులు రావడం గమనించిన వెంటనే ముందుగా 1500పిపిఎం వేపనూనె అయితే లీటరు నీటికి 2ఎంఎల్ లేదా 10వేల పిపిఎం అయితే లీటరు నీటికి 1ఎంఎల్ కలిపి ఆకులపై బాగా తడిచేటట్లు పిచికారి చేయాలన్నారు. ఈ విధంగా చేయడం వలన రెక్కల పురుగులు ఆకులపై గుడ్లు పెట్టడం నివారింపబడుతుందన్నారు. తదుపరి వారం రోజుల్లో క్లోరోఫైరాపాస్ 50శాతం ఇసి 1.5ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం వలన ఈ పురుగును సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. ఈ పురుగు ఆశించడం వలన మొక్క ఎదుగుదల కుంటు పడుతుందని కావున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఉచితంగా విత్తనాలు, ఎరువులను అందించాలి...

**కామేపల్లి, మే 30 (ప్రభాతవార్త):**

ఖరీఫ్ సీజన్లో అన్ని రకాల పంటల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను ఉచితంగా ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు 50శాతం సబ్సిడీపై దళిత, గిరిజన, చిన్న, సన్న కారు రైతులు ఉచితంగా ఇవ్వాలని,స్వామినాధన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, రైతాంగా సమస్యలను పరిష్కారం చేయాలని డిప్యూటీ తహశీల్దార్కి విన్నవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధరావత్ లక్ష్మణ్, గుగులోత్ తేజ, వద్దే వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, బాలు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ బుకింగ్ల పేరుతో వచ్చే వారి పట్ల జాగ్రత్త

**కామేపల్లి, మే 30 (ప్రభాతవార్త):**

అపరిచిత వ్యక్తుల వద్ద రైతులు విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దని ఖమ్మం ఏడిఏ ఏ.శ్రీనివాసరావు,ఏవో బి.తారాదేవి కోరారు.కామేపల్లి మండలం ముచ్చర్ల క్లస్టర్ పరిధిలోని సుక్కితండ, పూసలతండ, బాసిత్ నగర్ గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.నకిలీవిత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.రైతులు నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దని, తప్పనిసరిగా ప్రభుత్వం వారిచే లైసెన్స్ జారీ చేయబడిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తగిన రశీదులు తీసుకోవాలని అవగాహన కల్పించారు.విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ వివరాలు, తయారీ తేదీ, ముగింపు తేదీ, లాట్ నంబర్ వివరాలను చూసి కొనుగోలు చేసుకోవాలని, అడ్వాన్స్ బుకింగ్ల కోసమని గ్రామాల్లో తిరుగుతూ ప్రలోభాలకు గురి చేసే అపరిచిత వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు. మిరప విత్తనాలలో వైరస్ను తట్టుకునే రకాలు 3సంవత్సరాల వరకు పంట కాలం ఉన్న రకాలకు ఏలాంటి శాస్త్రీయ ఆధారాలు లేనందున అవి అమ్మే వారి పట్ల తగిన జాగ్రత్తలను పాటించాలని , బీటీ -3 హెర్బిసైట్ టోలరెంట్ పత్తి విత్తనాలను అపరిచిత వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి మోసపోవద్దని, అలాంటి సాగు చేయడం నేరం అని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు జి.ఉష, రైతులు మాలోత్ రాములు, మాలోతు లాలు, బాను, బుజ్జి, మాలోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో టాస్క్ఫోర్స్ తనిఖీలు

**అన్నపురెడ్డిపల్లి, మే 30, (ప్రభాతవార్త)**



ఎరువులు, విత్తనాల దుకాణాలను గురువారం టాస్క్ఫోర్స్ ఎస్సై రాజ్కుమార్ తనిఖీ చేశారు. దుకాణాలలోనివిత్తనాలను మండల వ్యవసాయాధికారి అనూషతో కలిసి పరిశీలించారు. దుకాణదారులు విత్తనాలను వ్యవసాయశాఖద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై పిడి యాక్ట్ నమోదుచేయటం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు బిల్లులు తప్పని సరిగా అడిగి తీసుకోవాలని, పంట కాలం పూర్తయ్యే వరకు వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలపై సమాచారం ఇవ్వాలని, గుర్తింపులేని విత్తనాలు కొని నష్టపోవద్దన్నారు.

## ఆధ్యాత్మక చింతనతోనే మానసిక ప్రశాంతత

**అన్నపురెడ్డిపల్లి, మే 30, (ప్రభాతవార్త**



ఆధ్యాత్మక చింతనతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని శ్రీశ్రీశ్రీ త్రిదిండి రామానుజ చిన్నజీయర్ స్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామివారి దేవాలయాన్నిసందర్శించిన ఆయన ఆలయ విశిష్టతను మేనేజర్ పివి రమణను అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి పూర్వవైభవం వచ్చేలా పాలకులు, ఆలయ సిబ్బంది పనిచేయాలని, గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలోస్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణం

## భారీగా తరలివచ్చిన భక్తులు

*కారేపలి, మే 30, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం తొడిదలగూడెం గ్రామ సమీపంలో వెలసరిన పురాతన ఆలయంలో గురువారం లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించడానికి సమీప ప్రాంతాల్లో భక్తులు భారీ సంఖ్యలో తరలించ్చి వేడుకలలో పాల్గొన్నారు. 132సంవత్సరాల అతి ప్రాచీన మహిమాన్వితమైన శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయం నందు ప్రతి సంవత్సరం కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం ఉదయం 11:07గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం మహా వైభవోపేతంగా అర్చకులు నిర్వహించారు. గత 2రోజులుగా ఆలయంలో సుప్రభాతం, విఘ్నేశ్వర పూజ, పంచామృతాభిషేకాలు, కళ్యాణమంగళస్నానం,



కళ్యాణ తిలకోద్ధరణ, ధ్వజారోహణ తదుపరి నక్షత్ర ఆరాధన, సుప్రభాత సేవ, జ్యోతి ప్రజ్వలనం, స్వామివారి కళ్యాణ స్ధానం, లక్ష్మీ అమ్మవారి గ్రామోత్సవం, బ్రాహ్మణోత్తములచే లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్యలు ఆలయాన్ని



సందర్శించి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అంబటి కృష్ణయ్య, దంపతులు లక్ష్మీ ప్రతాప్ దంపతులు,నిర్వాహకులు బన్సీలాల్ దంపతులు, శేఖర్‌రెడ్డి దంపతులు, ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, మాజీ సర్పంచ్ బానోత్‌కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రాంబాబు, తాతా కోటేశ్వరరావు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తులపై 50శాతం సబ్సిడీ ఇవ్వాలి...

## రైతుల రుణమాఫీ తక్షణమే చేపట్టాలి....

*కారేపల్లి, మే 30, ప్రభాతవార్త :*

ఖరీఫ్ సీజన్‌లో అన్ని రకాల పంటల విత్తనాలు, ఎరువులు, పురుమందులు ఉచితంగా ఇవ్వాలని వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు 50శాతం సబ్సిడీపై దళిత గిరిజన చిన్నకారు, సన్నకారు రైతులకు ఉచితంగా ఇవ్వాలని ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు గుగులోతు తేజనాయక్ అన్నారు. స్వామినాధన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరుతూ రైతాంగ సమస్యపై కారేపల్లి మండల తహాశీల్దార్ సంపత్‌కుమార్‌కు గురువారం అఖిలభారత ప్రగతీశీల రైతుసంఘంన ఏఐపీకేఎస్



ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు గుగులోతు తేజనాయక్ మాట్లాడుతూ.... ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ ప్రారంభమైనప్పటికీ రైతాంగానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలు , ఎరువులు, పురుగుమందులు ప్రభుత్వం సరఫరా చేయకుండా ప్రైవేట్ వ్యాపార వర్గాలపై ఆధారపడడం వల్ల నకిలీ, నాసిరకం కల్తీ విత్తనాలు రైతన్న నట్టేట ముంచుతున్నాయని అన్నారు. రైతులు రూ. వేలు నష్టపోతున్నారని4, దాని అరికట్టడంలో గత ప్రభుత్వ వర్గాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. తక్షణమే కల్తీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన విత్తనాల ప్రభుత్వ సంస్ధల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తానని హామీ నేటికి అమలు జరగలేదని వెంటనే ఏకకాలంలో రూ. 2లక్షలు రుణమాపీ అమలుపరచి కొత్తరుణాలు రైతులకు అందేటట్లుగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వరి పంటకు రూ. 500లు భవనసుగా చెల్లిస్తారని హామీ కేవలం సన్నరకానికి మాత్రమే అని ప్రకటించడం సరైనది కాదని అన్ని రకాల వడ్లుకు రూ. 500లు చొప్పున తక్షణమే వర్తింపజేయాలని అన్నారు.

# కెజి సిరిపురంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం వార్షికోత్సవం

## పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్

*వైరా, మే30,ప్రభాతవార్త:*

వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం 14వ వార్షికోత్సవాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణాన్ని సరిపూడి బాబురావు దంపతులు, పరుచూరి రామారావు దంపతులు, కుటుంబ సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలు అందజేసి పూజలు నిర్వహించారు. ఖమ్మం పట్టణానికి చెందిన సరిపూడి బాబురావు దంపతులు వెంకటేశ్వరస్వామి పద్మావతి, గోదాదేవి



అమ్మవార్లకు వెండి వస్తువులు బహూకరించారు. పర్చూరు రామారావు దంపతులు రూ.2లక్షల ఖర్చుతో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం మంచి శుభపరిణామం అని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు పాడి పంటలు సంవృద్ధిగా అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మచ్చా వెంకటేశ్వరరావు, నంబూరి ప్రసాద్‌రావు, పర్చూరి రామారావు, మచ్చా నరినసంహారావు, మచ్చా బుజ్జి,మట్టూరి నాగేశ్వరరావు, మట్టూరి వెంకటేశ్వరరావు, మోరంపూడి బాబురావు, మచ్చా వెంకటేశ్వరరావు, కొండపనేని వెంకటేశ్వరరావు, తూము కోటేశ్వరరావు, మందడపు శరభయ్య, మచ్చా మధుసూదన్‌రావు, కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి దానియేలు, శీలం వెంకటనర్సిరెడ్డి, మల్లు రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

*భువనగిరి ప్రభాతవార్త:*

జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులకు సూచించారు. గురువారం అధికారులతో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లను సమీక్షిస్తూ జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతకవిష్కరణ జరుగుతుందని, అంతకు ముందు భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రాకేష్‌రెడ్డికి పట్టభద్రుల మొగ్గు....

*కారేపల్లి, మే 30, ప్రభాతవార్త :*



ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్ధి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు ఖాయమైందని, మెజార్టీయే లక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ ఇల్లా నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్ సేర్కొన్నారు. కారేపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్ధి రాకేష్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని, పట్టభద్రులు తమ సరైన నిర్ణయంతో రాకేష్‌రెడ్డిని గెలిపించి శాసన మండలిలో తమ గొంతుకను వినిపించనున్నారని తెలిపారు. కేసీఆర్‌పై కక్షతోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొనసాగించిన అభివృద్ది చిహ్నాలను మాత్రమే మార్చగలరు. గానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ పొందిన సుస్థిరమైన స్ధానాన్ని చెరపడం ఎవరితరమూ కాదని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి గెలుపుకై ప్రచారం నిర్వహించిన నాయకులకు పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు గౌస్‌ఉద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణం



*కారేపల్లి, మే 30, ప్రభాతవార్త :*

కారేపల్లి మండలంలోని తొడితలగూడెం గ్రామ శివారులో వేంచేసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ వేడుక గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలో భక్తులు నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్ శ్రీలక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. 132ఏళ్ళ అతిప్రాచీన మహిమాన్వితమైన దేవాలయంలో ప్రతి ఏటా సాంప్రదాయబద్దంగా స్వామివారి కళ్యాణ వేడుకలు నిరాటకంగా జరగడం అభినందనీయమని అన్నారు. భక్తులు ఈ వేడుకలో అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ధన్యుల య్యారన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలు ఈ ప్రాచీన దేవాలయాలని, వాటిని భావితరాలకు అందజేయడంలో ప్రతి వ్యక్తి ప్రధాన భూమిక పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు, కొత్తూరి శ్రీనివాసరావు, తేళ్ళ శ్రీనివాసరావు, చిన్ని ప్రవీణ్, జంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామికి ఇత్తడి తొడుగు బహుకరణ

*మోత్కూర్ ప్రభాతవార్త:*

మండలంలోని అనాజీపురంలోని శ్రీ అభయాంజనేయ స్వామికి దాతలు ఇత్తడి తొడుగు బహూకరించారు. హైదరాబాద్‌కు చెందిన కుంచాల మధురాంరెడ్డి రాధిక దంపతులు రూ.1.25లక్షల విలువ గల ఇత్తడి తొడుగును బహూకరించారు. దాతలు అందించిన అభయాంజనేయ స్వామి వారి ఇత్తడి తొడుగును ప్రత్యేక పూజలు జరిపి స్వామి వారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్మాణ దాత గోరుపల్లి సంతోష్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎరువులు, పురుగుమందులు క్రయ, విక్రయాలు చేయాలి

## డీలర్ల సమావేశంలో ఏడిఎ నర్సింహారావు

సత్తుపల్లి, మే 30, ప్రభాతవార్త:

వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్న దృష్ట్యా రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగు మందులను ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వ్యాపారస్థులు క్రయ, విక్రయాలు జరపాలని సత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు యు. నర్సింహారావు కోరారు. సత్తుపల్లి మండల పరిధిలోని కొత్తూరు రైతు వేధికలో విత్తన,పురుగు మందులు మరియు ఎరువుల డీలర్ల సమావేశం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ



సమావేశంలో ఏడిఎ నర్సింహారావు మాట్లాడుతూ విత్తన డీలర్లు రైతు వారి రిజిస్టర్లు మెయింటెన్ చేయాలని, క్రయ విక్రయాల నివేధికలను ఎప్పటికప్పుడు వ్యవసాయశాఖ కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. ఎటువంటి ఇన్‌వాయిస్‌లు లేకుండా కానీ, బిల్లులు లేకుండా ఎరువులు, పురుగుమందులు మరియు విత్తనాలు నిల్వ ఉంచినా, క్రయ, విక్రయాలు జరిపినా కటిన చర్యలు తీసుకుంటామని ఏడిఎ హెచ్చరించారు. దుకాణం పేరు, డోర్ నెంబర్ స్పష్టంగా కనిపించే విధంగా చూసుకోవాలని డీలర్లకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన బి.జి 3 మరియు గ్రైఫో సెట్ విక్రయాలపై నిషేధించిందని ఎవరూ కూడా సంబంధిత క్రయ విక్రయాలు చేపట్టరాదని, డీలర్లు అందరూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని, లేని యెడల చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ టి. కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, ఏఈఓ టి. నరేష్, డీలర్లు తదితరులు పాల్గొన్నారు

# వారసత్వంగా వచ్చిన భూములమ్ముకొని పంచాయతీ అభివృద్ధికి కృషి...

## పుచ్చలపల్లి సుందరయ్య వారసుడిగా కోటారెడ్డి, శివపార్వతి... జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైన రామానుజవరం గ్రామ పంచాయతీ

తల్లాడ, మే 30, ప్రభాతవార్త

భారత దేశ వ్యాప్తంగా పంచాయితీ రాజ్ అభివృద్ధి సూచిక కార్యక్రమంలో పచ్చదనం, పరిశుభ్రత పాటించడంలో తల్లాడ మండలం రామానుజవరం గ్రామ పంచాయితీ జిల్లా స్థాయిలో ఉత్తమ పంచాయితీగా ఎంపికైంది. సాధారణంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతి నిధులు ఎన్నికల సమయంలో ఖర్చు పెట్టిన నిధులను రాబట్టుకోవడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం నిధులు మంజూరు



చేస్తేనే పనులు చేయడం సహజంగా జరుగుతుంది. అయితే దానికి భిన్నంగా రామానుజవరం సర్పంచ్ తమ తండ్రుల నుండి వారసత్వంగా వచ్చిన భూములను అమ్ముకుని మార్క్సిస్టు పార్టీ యోధుడు పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకుని భూములు అమ్మిన డబ్బులతో కోట్ల రూపాయలకు పైగా ఖర్చు పెట్టి శాశ్వత పనులకు శ్రీకారం చుట్టడంలో సర్పంచ్ శీలం కోటారెడ్డి, ఆయన సతీమణి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు శీలం శివపార్వతిలు గ్రామ అభివృద్ధి కోసం పోటీ పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం 8 అంశాలైన వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై, హెల్త్ అండ్ ఫ్యామిలీ, గృహ నిర్మాణం, పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో అమలుచేస్తున్న కార్యక్రమాలు గ్రామ ప్రజలకు ఎలా అందుతున్నాయో సర్వే చేయడంతో రామానుజవరం గ్రామం ప్రకృతి ప్రేమిక గ్రామంగా ఆదర్శంగా ఉండటమే గాక, పెద్ద పెద్ద పట్టణాలు ధీటుగా 1075 మంది ఓటర్లు ఉన్న పంచాయితీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పల్లె ప్రకృతి వనంలో వందల రకాల పూల



మొక్కలతో పాటు దారి పొడవునా పంచాయితీకి ఆదాయన్నిచ్చే మొక్కలను నాటటంతో పాటు చెరువు కట్టను అందంగా తీర్చి దిద్దారు. గ్రామంలో ఆంజనేయస్వామి, శివుడి విగ్రహాలతో పాటు సీసీ రోడ్లు, చెరువులో బుద్దుడి విగ్రహం ఏర్పాటు చేసి, పర్యాటకులను ఆకట్టుకునేలా





తయారుచేశారు. గ్రామంలో రహదారులు కూడా నూటికి నూరు శాతం సీసీ రోడ్లతో అందంగా తీర్చిదిద్దడంతో పాటు రోడ్డుకిరువైపులా పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలను నాటి, పెంచే బాధ్యతను భుజ స్కందాలపై వేసుకున్నారు. దాదాపు కోటి రూపాయలకు పైగా స్వంత నిధులు వెచ్చించి, గ్రామాభివృద్ధికి విశేషంగా కృషిచేసిన కోటారెడ్డిని అభినందించక తప్పదు. తాతల నుండి తనకు సంక్రమించిన ఆస్తి కర్పూరంలా కరిగిపోతున్నా ఎందుకు జ్ఞానోదయం కావడం లేదో అర్థం కాని ప్రశ్నగా మిగిలింది.

***వంద రకాల మొక్కలు ఐదు వేలు నాటాం... మాజీ సర్పంచ్ శీలం***

గ్రామంలోని నర్సరీలతో పాటు ప్రధాన రోడ్డుకి రెండు వైపులా, చెరువు కట్టపై వంద రకాల పూల, పండ్ల మొక్కలు, ఐదు వేలు నాటటం జరిగిందని మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, ఎంపిటిసి శీలం శివపార్వతిలు వెల్లడించారు. తమకు ఇద్దరు సంతానం కాగా గ్రామస్థులంతా తమ అనుచరులగా భావించి, వారి కళ్ళలో ఆనందం చూడటం కోసం ఆహ్లాదకర వాతావరణం ఉండాలనే ఏకైక లక్ష్యంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని, మాజీ సీఎం కేసీఆర్ వస్తారని



అనుకున్నా... రాలేదని వాపోయారు. ఎంపిడిఓ చంద్రమౌళి ఏమన్నారంటే..

తాను ఎన్నికల ముందే ఎంపిడిఓగా బదిలీపై తల్లాడకు రావడం జరిగిందని, అనుకోకుండా ఓ రోజు రామానుజవరం పంచాయితీని సందర్శించగానే గ్రామ పంచాయితీకి ఎందుకు అవార్డు రాలేదని మాజీ సర్పంచ్‌ను ప్రశ్నించడం జరిగిందని వెల్లడించారు. దీంతో గ్రామంలో జనాభా, రహదారుల పరిస్థితి ఎంత మందికి అంత్యోదయ, అన్నయోజన పథకం క్రింద ఎంత మందికి బియ్యం పంపిణీ చేస్తున్నారో వివరాలు తెలుసు కొని, తాను జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్, సీఈఓ, డిపిఓలకు ప్రతిపాదనలు పంపడంతో ఉత్తమ పంచాయితీగా ఎంపిక కావడం తనకు సంతోషాన్ని కలిగించిందని ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి వెల్లడించారు.

***ఉత్తమ పంచాయితీగా ఎంపిక కావడం అదృష్టం... ఎంపిఓ ....***



రామానుజవరం గ్రామ పంచాయితీ జిల్లా స్థాయిలోనే ఉత్తమ పంచాయితీగా ఎంపిక కావడం పట్ల ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి హర్షం వ్యక్తం చేశారు. మండలంలో రామానుజవరం పంచాయితీ ఆదర్శంగా నిలిచిందని, ఈ మేరకు ఎంపిడిఓ పర్యవేక్షణలో పనులు వేగంగా జరుగుతున్నాయని,ప్రతి పంచాయితీ, పాలకవర్గ సభ్యులు కూడా గతంలో కృషిచేశారన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ఆక్రమణలపై విచారణ



కల్లూరు, మే 30, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం లోని వూర చెరువు, కల్లూరులో వంకర వాగుల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ద్వారా విచారణలు చేపడుతున్నట్లు తహశీల్దార్ పులి సాంబశివుడు తెలిపారు. గత కొద్ది రోజులుగా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రైతుల ద్వారా తమకు ఫిర్యాదులు అందాయని, అట్టి ఆరోపణలపై సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలో సర్వే చేసి ఆర్డిఓకు తదుపరి నివేదిక పంపించనున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు అశోక్, మాజిద్, ఆర్‌ఐలు స్టాలిన్, అన్వర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ వేడుకలు



పెనుబల్లి, మే 30, ప్రభాతవార్త

54వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన పెనుబల్లిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కమిటి సభ్యురాలు మిట్టపల్లి నాగమణి సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ సభలో రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ 1970లో ఏర్పడిన సిఐటియుకు నేటికి 54 సంవత్సరాలు నిండాయని, నిరంతరం కార్మిక హక్కులకోసం, కార్మిక చట్టాలను కాపాడటం కోసం, పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతిఅంశంపై నిరంతరం పోరాటం సాగిస్తుందన్నారు. భవిష్యత్తులో అనేక ఉద్యమాలు నిర్మాణంలో కూడా భాగస్వామ్యంగా మున్ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు, కార్మిక సంఘం నాయకులు టి. చిరంజీవి, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు మిట్టపల్లి నాగమణి, హమాలీ యూనియన్ నాయకులు మిద్దే స్వామి, భుక్య రాములు, గుడిమెట్ల బాబు, బుడ్డియ్య, కంటే సత్యం, మల్లెల నరసింహారావు, కడియం రాజు, వేముల చెన్నారావు, చీపి వెంకటేశ్వరరావు, ప్రసాద్, చైతన్య పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయండి...

కామేపల్లి, మే 30 ప్రభాతవార్త:

రామకృష్ణాపురం గ్రామంలో సువర్చల సహిత శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి 10వ, వార్షికోత్సవ వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నట్లు హనుమాన్ భక్తమండలి కన్వీనర్ భైరోజు శ్రీనివాసచారి గురువారం తెలిపారు. జూన్ 1న హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి వారికి ఉదయం 8గంటలకు పంచామృత అభిషేక కార్యక్రమాలు, విశేష పూజ కార్యక్రమాలు, మండల హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అధీకృత డీలర్‌ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి




*నేలకొండపల్లి, మే 30 ప్రభాతవార్త:*
లైసెన్స్ పొందిన అధీకృత డీలర్‌ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చెన్నారం, మంగాపురంతండా గ్రామాలలో వానాకాలంలో విత్తనాల కొనుగోలు విషయమై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహనా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో ఏడిఏ ఎస్.విజయచంద్ర మాట్లాడుతూ నకిలీ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని ఆయన చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పని సరిగా బిల్లులు పొందాలని ఆయన చెప్పారు. అట్టి బిల్లులను విత్తన సంచులను పంట కోసే వరకు రైతులు దాచి ఉంచాలని ఆయన చెప్పారు. ఎవ్వరైనా దళారులు ఊళ్ళల్లోకి వచ్చి రాత్రి వేళ్ళల్లో విత్తనాలు అమ్మేందుకు ప్రయత్నిస్తే వెంటనే వ్యవసాయ అధికారికి కానీ, పోలీసులకు గానీ సమాచారం ఇవ్వాలని ఆయన చెప్పారు. గుడ్డ సంచులలో అమ్మే విత్తనాలు, లూజుగా అమ్మే విత్తనాలు రైతులు కొనుగోలు చేయవద్దని ఆయన చెప్పారు. పత్తి విత్తనాలు అన్నీ బిజిటు విత్తనాలు మాత్రమేనని అన్ని ఒకే రకమైన సామర్థ్యం కల్గి ఉంటాయని ఆయన అన్నారు. ఒకే రకమైన విత్తనం కోసం ప్రయత్నించవద్దని ఆయన చెప్పారు. రైతులు కనీసం 60 మిల్లీలీటర్‌ల వర్షపాతం నమోదు కాకుండా పత్తి విత్తనాలు విత్తరాదని అలా విత్తినట్లయితే ఒకవేళ వర్షం లేకపోయినట్లయితే మొలకశాతం తగ్గుతుందని ఆయన చెప్పారు. అలాగే, నేలకొండపల్లి, మంగాపురంతండా, చెన్నారం గ్రామాలలోని విత్తన వ్యాపారుల దుకాణాలను కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర తనిఖీ చేసారు. విత్తన వ్యాపారులు చట్టానికి లోబడి వ్యాపారం చెయ్యాలని ఆయన చెప్పారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఆయన చెప్పారు.వ్యాపారులకు ఆయన పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఏవో దేశబోయిన అరుణకుమారి, ఏఇవోలు శిరీష, ఉదయ్‌కిరణ్, రైతులు పాల్గొన్నారు.



**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# చెరువు మట్టి వినియోగంతో పంటలకు సమృద్ధిగా పోషకాలు

**రోగ నిరోధక శక్తి పెరుగుదలకు దోహదం- నెమలిపురి పంచాయితీలో ముమ్మరంగా పూడికతీత పనులు**

**తీసిన మట్టిని పొలాలకు తరలించుకుంటున్న రైతులు -పరిశీలించిన అధికారులు**

*కామేపల్లి, మే 30 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం నెమలిపురి పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పూడికతీత పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.స్థానిక బుచ్చమ్మ కుంటలో పూడికతీత పనులను నిర్వహిస్తున్నారు.అట్టి పనుల్లో సుమారు 340 మంది కూలీలు పాల్గొంటున్నారు.వారం రోజులుగా పూడికతీత పనులు శరవేగంగా



సాగుతున్నాయి.ఈజీఎస్ పనులను ఈసీ దామాల వెంకటేశ్వర్లు,టెక్నికల్ అసిస్టెంట్ బావ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన ఎరువులను మించిన పోషకాలు చెరువు మట్టి



వినియోగంతో పంటలకు సమృద్ధిగా అందుతాయని అన్నారు.2.70 శాతం ఒండ్రు మట్టి ,30 శాతం బంకమట్టి నత్రజని భాస్వరం, పోటాష్ సూక్ష్మపోషకాలు ఉంటాయని, పంటలకు రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందని తెలిపారు.నీటిని నిలుపుకునే శక్తి 4 నుంచి 7 శాతం పెరుగుతుందని అన్నారు.చెరువు మట్టిని తోలుకునే ముందు మట్టి పరీక్ష చేయించుకోని లవణ సాంద్రత 4 కన్నా ఎక్కువ 8.4కన్నా తక్కువగా ఉన్నప్పుడే వాడాలని, చెరువు మట్టి రెండు నుంచి మూడు అడుగుల మట్టిని తోలుకోవాలని ఈ నెలలో తోలుకుంటే అనుకూలంగా ఉంటుందని అన్నారు. చెరువు లోపల పూడిక మట్టిని ఎడనుంచి 3 అడుగుల మట్టిని పరీక్షల అనంతరం పోషకాల స్థాయిని బట్టి వాడుకోవాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ సపావట్ పర్శ్య, మేట్ దారావత్ శ్రీకాంత్, కూలీలు, ముఠామేస్త్రీలు పాల్గొన్నారు.కాగా పథకాన్ని కూలీలు, పేదలు సద్వినియోగం చేసుకోవాని ఫీల్డ్ అసిస్టెంట్ పర్షియా కోరారు.పంచాయతీలో



పథకం అమలు, కూలీల భాగస్వామ్యం, పని ప్రదేశంలో కల్పిస్తున్న సదుపాయాలు, రైతులు పంట పొలాలకు పూడిక తీసిన మట్టిని తరలించుకోవటం, కూలీలకు సకాలంలో చేసిన పనికి సంబంధించిన వేతనాలు చెల్లిస్తుండటంతో పనులను ముమ్మరంగా నిర్వహించేందుకు కూలీలు ఆసక్తిని కనబరుస్తున్నారు.

## సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



*నేలకొండపల్లి, మే 30 ప్రభాతవార్త:*
సబ్సిడీ ధర పై సరఫరా చేస్తున్న పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగులు, జనుములను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ వెల్లడించారు. గురువారం నాచేపల్లి వ్యవసాయ ప్రాధమిక సహకార పరపతి సంఘం నందు రైతులకు సబ్సిడీ పై జీలుగులు, జనుములు విత్తనాలను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఇవో శశిరేఖ, నాచేపల్లి పిఏసిఎస్ సిఇవో సత్యాల కోటయ్య, సొసైటీ వైస్ ప్రసిడెంట్ రేగళ్ళ రవి, డైరక్టర్‌లు మందడి వెంకటరామారావు, మందడి భుజంగరావు, పొన్నం శివరాజు, సిరికొండ బ్రహ్మయ్య, కళావతి, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సిహెచ్‌వో చావా దుర్గ సేవలు అభినందనీయం



*నేలకొండపల్లి, మే 30 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి పిహెచ్‌సి సిహెచ్‌వో చావా దుర్గ సేవలు అభినందనీయమని నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్, స్దానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు సిహెచ్‌వోగా పని చేస్తున్న చావా దుర్గ గురువారం పదవీ విరమణ చేసారు. ఈ సందర్భంగా సిహెచ్‌వో చావా దుర్గ, ప్రసాదు దంపతులను హస్పిటల్ వైద్యులు, ఉద్యోగులు, వైద్య సిబ్బంది శాలువాలు కప్పి, పూల బొకేలను అందచేసి ఘనంగా సన్మానించారు. అలాగే, సన్మానపత్రాన్ని వారు అందచేసారు. ఈ కార్యక్రమంలో హస్పిటల్ వైద్యులు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి రోజున యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీయాదగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామి వారి జయంతోత్సవం జూన్ 1వ తేదీన పురస్కరించుకుని దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో ద్వారా తెలియజేశారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి 12.30 గంటల వరకు శ్రీస్వామి వారి ప్రధానాలయం, పాతగుట్ట నందు గుండం శ్రీఆంజనేయస్వామి వారి ఆలయం నందు విష్ణుపుష్కరిణి నందు గల శ్రీఆంజనేయస్వామి వారి ఆలయం నందు అష్టోత్తర మన్యసూక్త పారాయణంచే అభిషేకం, లక్ష తమలపాకులచే అర్చన, మహానివేదన మొదలగు పూజాధికములు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## కార్మిక వర్గ ఐక్య ఉద్యమాల దిక్సూచి సిఐటియు -సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

*మోత్కూర్ ప్రభాతవార్త:*
కార్మిక వర్గ ఐక్య ఉద్యమాల దిక్సూచి సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మోత్కూర్ రైస్ మిల్లు హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఏగురావేయడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి, హమాలీ లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు దొండ నాగరాజు, ఉపాధ్యక్షులు గుంటి ఉపేందర్, నాయకులు కొంగరి నరసింహ, కుర్మేటి విక్రమ్, ఎండి.అబ్బాస్, హమాలీ యూనియన్ నాయకులు సంతోషన, రోహిత్, గుంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*త్రిపురారం, 30మే, ప్రభాతవార్త:*
గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది,మండల కేంద్రానికి చెందిన ఈట పార్వతమ్మ గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.ఆమె పార్థీవ దేహాన్ని అనుముల శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం

*మోత్కూర్ ప్రభాతవార్త:*
మండలంలోని సుందరయ్య కాలనీకి చెందిన వల్లాల రామకృష్ణ వెన్నుపూస విరిగి అనారోగ్యంతో బాధ పడుతున్నందున్న గురువారం యాదవ సంఘం తరపున రూ.15వేలు ఆర్థిక సహాయం రామకృష్ణకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ శ్రీను, యాదవ సంఘం నాయకులు పురుగుల మల్లయ్య, జంగ సతీష్, అవిశెట్టి రాజాలు, పురుగుల రమేష్, జంగా నరేష్, పురుగుల సోమన్న, బుర్ర మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన కాంగ్రెస్ నాయకులు

*మోత్కూర్ ప్రభాతవార్త:*
హైదరాబాద్‌లోని క్యూ న్యూస్ ఆఫీస్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గురువారం మోత్కూర్ మున్సిపల్ కాంగ్రెసన అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, బయ్యని రాజు, కోమటి మత్స్యగిరి కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలుపు తథ్యమని మల్లన్నకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోత్కూర్‌లో కాంగ్రెస్ శ్రేణులు చేసిన కృషిని తీన్మార్ మల్లన్న అభినందించారు.

# పల్లె పాడుబడిపోతున్నది

## గ్రామ పంచాయతీల్లో పాలన అస్తవ్యస్తం

**నిధుల లేమితో పొంగుతున్న డ్రెయిన్లు**

**ఎక్కడి చెత్త అక్కడే**

**ఏళ్ళతరబడి మంజూరు కాని బిల్లులు**

**జనరల్ ఫండ్ ఇచ్చేదెప్పుడు**

**అప్పులపాలైపోతున్న సిబ్బంది**

**పట్టించుకున్న దిక్కులేదు**



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

నిధుల లేమితో గ్రామ పంచాయతీలు అల్లాడిపోతున్నాయి. ఏళ్ళతరబడి., విడుదల కావాల్సిన పైకాన్ని సర్కార్ విదిలించకపోవడంతో నానాటికీ సమస్య తీవ్రతరమవుతున్నది. వీధిదీపాలు మాడిపోతే మార్చే దిక్కులేదు. అశ్వారావుపేట లాంటి మేజర్ పంచాయతీల్లోని డ్రెయిన్లను శుభ్రం చేయడానికి శ్రామికులకు ఇవ్వడానికి యంత్రాంగం చేతిలో చిల్లిగవ్వ ఉండటంలేదు. ప్రజలకు మంచినీటిని సరఫరా చేసే ప్రక్రియలో రోజూ అనేక ఖర్చులంటాయి. మోటార్లు కాలిపోతే బాగు చేయించుకోవడం, పివిసి పైపులు వాటి అమరికలకోసం ప్లంబింగ్ మెటీరియల్ సమకూర్చుడం, స్టేషనరీ, ఇలాంటి అవసరాలెన్నింటికో డబ్బు కావాలి. హార్డవేర్, ఎలక్ట్రికల్, పుస్తకాల దుకాణాలన్నింటిలో అందినకాడికి అప్పులు తెచ్చి ఇప్పటిదాకా బండి నడిపారు. ఒకరోజుకాకపోతే ఒకరోజైనా వాళ్ళ బాకీ తీరిస్తే కదా పరపతి ఉండేది. ఆ పరిస్థితి లేకపోవడంతో మళ్ళీ అరువుకోసం వెళ్ళడానికి సిబ్బందికి మొహం చెల్లడంలేదు. ఇందాక చెప్పుకున్నట్లు పంచాయతీ కార్మికులకు సకాలంలో కూలీ చెల్లించనందున వాళ్ళెవరూ పనిచేయడంలేదు. పట్టణాల్లో ఎక్కడిచెత్త అక్కడే. పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. డ్రైనేజ్‌లు పొంగి పొరలి వీధులన్నీ మురికికూపాలుగా మారిపోతున్నాయి. ఇప్పుడు వేసవి కాబట్టి కాస్త ఫర్వాలేదు. వచ్చేది వర్షాకాలం. ప్రతీ పల్లెల్లో పారిశుధ్య సమస్యలు ఎంతగా విజృంభిస్తాయో, ఆరోగ్య సమస్యలు ఏస్థాయిలో అవస్థలు తెచ్చిపెడతాయో ఆందోళనగా ఉన్నది. శ్రామికులకు కూలి డబ్బులు లేకపోవడంతో పంచాయతీ నర్సరీలు ఎండిపోతున్నాయి. ఉదాహరణకు చూస్తే అశ్వారావుపేట పట్టణంలోని పాపిడిగూడెం రోడ్, గుర్రాలచెర్వురోడ్, ప్రాంతాల్లో వేసిన రియలెస్టేట్స్‌నుంచి పంచాయతీలకు కేటాయించిన గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి కోసం ఇక్కడి కార్యనిర్వహణాధికారి హరికృష్ణ విశేషకృషి చేసి, నర్సరీలను పెంచారు. గ్రాంటున్నా లేకున్నా ఆయన వీటిని కంటికిరెప్పలా కాపాడారు. కానీ ఆయన మాత్రం ఎంతకాలం చేతినుంచి పెట్టి పెంచుతారు. ఇప్పుడా నర్సరీలు నిలువునా ఎండుతున్నాయి. చూస్తూ బాధపడటం తప్ప ఎవరైనా చేయగలిగేది ఏముంటుంది. పోయిన కెసిఆర్ సర్కారైతే హరితహారమంటూ కోటానుకోట్లు సర్వనాశనం చేసింది. పైగా వీళ్ళ షోకులకోసం పేరాయగూడెం పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్:1228లో గాదెరాజునారాయణరాజు నుంచి 2000 సంవత్సరం డిశెంబర్ 31 తేదీన స్వాధీనపరచుకున్న భూమిలో "బృహత్‌పల్లెప్రకృతి" అంటూ నానా హంగామా చేశారు. బోరువేసి మోటారు పెట్టారు. ఎంట్రన్స్‌లో భారీ సెట్టింగులతో ఆర్చ్ ఒకటి మళ్ళీ. ఇప్పుడక్కడికి వెళ్ళి చూస్తే ప్రభుత్వ కార్యక్రమాలు ఎంత చెత్తగా ఉంటాయో తెలుస్తుంది. ప్రతీ పంచాయతీలో పేదలనోళ్ళు కొట్టి లాక్కున్న భూముల్లో క్రీడాప్రాంగణాలంటూ పనికి మాలిన పనులు చేశారు. ఇలా ఒకటికాదు చెప్పుకుంటూ పోతే తెల్లారుతుంది. దేనికీ పైసా డబ్బు లేదు. ఈ దరిద్రం ఇప్పటిది కాదు గత బిఆర్ఎస్ పాలననాటిదే. దేనికీ బిల్లులు ఇవ్వడం లేదు. ఒకవేళ ఇచ్చినా పది రూపాయలుంటే అందులో ఒకటో రెండో విదిల్చి మిగిలింది మళ్ళీ పెండింగ్. స్థానిక పన్నుల వసూళ్ళు సిబ్బంది జీతాలకు సరిపోతున్నాయి. అవీ సంపూర్ణంగా వసూళ్ళుకాని సహజ సమస్యలు ఉండనే ఉంటాయి. ఈ పరిస్థితుల్లో 15వ ఆర్థిక సంఘ నిధులే శరణ్యం. ప్రభుత్వాలకు ఎప్పుడు వెసులుబాటు వస్తుందో, ఎప్పుడు విడుదల చేస్తారో, అప్పటిదాకా అవసరాలను ఎలా తొక్కిపెట్టుకోవాలో ఏమీ అర్ధంకావడంలేదు.

### 15 వ ఆర్థిక సంఘం చెప్పిందేమిటి

ఐదేళ్ళ కాలపరిమితికి పనిచేయాల్సిన 15 వ ఆర్థిక సంఘం చెప్పిందేమిటి, ఇక్కడ జరుగుతున్నదేమిటి, అనే దాన్ని పరిశీలిద్దాం. 2021-2022 నుంచి 2025-2026 వరకూ రూ.7201 వేల కోట్లతో పంచాయతీల్లో సేవలు చేయాల్సి ఉన్నది. బేసిక్‌యునైటెడ్ గ్రాంటునుంచి (40శాతం)రూ.2880 కోట్లు, టైడ్‌గ్రాంట్(60శాతం) రూ.4320కోట్లు, దేశంలోని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లాపరిషత్‌ల మనుగడకు ఖర్చు చేయాలి.

ఇదే దామాషాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతీ రాష్ట్రానికీ కేటాయింపులు ఇచ్చినా, వీటిని గత ప్రభుత్వాలు ఇతర ఖర్చులకు మళ్ళించడం, ఆ లోటుని ఇప్పటిదాకా భర్తీచేసుకోలేకపోవడం వంటి కారణాలతో పల్లెలు కునారిల్లుతున్నాయి. రేవంత్ సర్కారయినా సమస్య తీవ్రతని గుర్తించి ఆదుకోవాలని ప్రజలంతా కోరుతున్నారు.

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**విత్తన దుకాణం సందర్శన**

**స్టాక్ రిజిస్టర్‌లో రికార్డులు పరిశీలన**



**రఘునాథపాలెం,మే 30, ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ గ్రామాల బాట పట్టారు. మండల కేంద్రంలోని విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనఖీలు చేశారు. తొలుత రఘునాథపాలెం ప్రాథమిక వ్యవసాయం సందర్శించి పరిశీలించారు. ఈ సొసైటీలో కలెక్టర్ పచ్చిరొట్టపై విత్తనాల పంపిణీ తీరు తెన్నులను సమీక్షించారు. అనంతరం జై కిసాన్ ఏజెన్సీ విత్తన దుకాణాన్ని కూడా సందర్శించారు. డీలర్ తిప్పట్ల నాగరాజు కలెక్టర్‌కు దుకాణంలోని రికార్డులను నిల్వ ఉన్న సరుకు స్టాక్ రిజిస్టర్‌లను చూపించారు. భూసార పరీక్ష కేంద్రంలో విత్తనం మొలకశాతంని కూడా పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ ఖరీఫ్ సీజన్ దృష్టిలో పెట్టుకొని విత్తన దుకాణ డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని సూచించారు. ఎవరైనా డీలర్లు బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. బహిరంగ మార్కెట్‌లో రోజు విత్తనాలు విక్రయించే సందర్భంలో అనుమానితుల్ని గుర్తించి సమీపంలోని పోలీస్ స్టేషన్లకు వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని వివరించారు. రోజువారీగా వచ్చిన సరుకు వివరాలు నిలువ విక్రయాలు ధరలతో కూడినపట్టికపై రైతులకు అర్థమయ్యే రీతిలో తెలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ముండ్లపాటి విజయనిర్మల, ఖమ్మం విజన్ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఇంటూరు భాస్కరరావు, డీలర్ తిప్పట్ల నాగరాజు, సొసైటీ ముఖ్యకారణ అధికారి తదితరులు పాల్గొన్నారు.



# లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు అందజేసిన జిల్లా ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, మే 30 - ప్రభాతవార్త:**



ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ఏటూరు నాగారం - మహదూ వపూర్ ఏరియా కమిటీ సభ్యులు గంగా అలియాస్ మహేష్ అలియాస్ జనార్ధన్, అతడి భార్య సోడి ఉంగి అలియాస్ ఝూనీనసలకు తెలంగాణ ప్రభుత్వం తరపున మంజూరైన రికార్డులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు గురువారం తన కార్యాలయంలో అందించారు. వీరిద్దరూ నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీలో ఏరియా కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం వీరికి ఒక్కొక్కరిపై నాలుగుల క్షల రివార్డులను ప్రకటించిడం జరిగింది. ప్రత్యేక చొరవ తీసుకొని లొంగిపోయిన వీరిద్దరి ప్రభుత్వం తరపున రావాల్సిన నగదును ఎస్పీ అందజేశారు. పోలీసులు చేపట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోయిన మావోయిస్టులకు జిల్లా పోలీస్‌శాఖ అండగా ఉంటుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సాయిమనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, చర్ల సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డిలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమంపై దృష్టిని సారించాలి :

## సింగరేణి డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్

**కొత్తగూడెం సింగరేణి, మే30 - ప్రభాతవార్త:**

ఉద్యోగుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలపై దృష్టిని సారించాలని సింగరేణి డైరెక్టర్ పర్సనల్ అండ్ ఆపరేషన్స్ ఎన్‌వీకే శ్రీనివాస్ అన్నారు. గురువారం కొత్తగూడెం ఇల్లెందు క్లబ్‌లో జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం బి.హనుమంతరావు ఆధ్వర్యంలో సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్టుమెంట్ల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విధులకు గైర్హాజరవుతున్న కార్మికులకు కౌన్సిలింగ్, కోర్టుల్లో పెండింగ్‌కేసులు, కారుణ్య నియామకాలు, సీఎంపీఎఫ్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సెటిల్ చేయడం, సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ, గ్రీవెన్సీ మానిటరింగ్ విధానాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి డైరెక్టర్ ఎన్‌కేవీ.శ్రీనివాస్ మాట్లాడుతు విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్‌ను నిర్వహించి ఉద్యోగం నుంచి డిస్మిస్ కాకుండా చూడాలన్నారు. ఉద్యో గులు వారి కుటుంబసభ్యుల వివరాలను డిజిట లైజేషన్ చేయాలన్నారు. ఫోటోలతో సహా స్కాన్ చేసి ఈపీఎంఆర్ పోర్టల్‌లో నమోదు చేయా లన్నారు. కోర్టు కేసుల వివరాలతో పాటు ఉద్యో గుల వివరాలను ఆన్‌లైన్ చేయాలన్నారు. వసతిగృహాలు (క్వార్టర్స్) వివరాలు ఎస్ఏపీలో ఎంట్రీ చేయాలన్నారు. మెడికల్ కార్డులకు లైవ్ సర్టిఫికేట్‌ను సమర్పించని వారి ఫోన్ నంబర్లకు మెస్సెజ్‌ల రూపంలో సమాచారాన్ని అందించాల న్నారు. ఉద్యోగుల గ్రీవెన్స్ వివరాలను పోర్టల్‌లో నమోదు చేయడంతో పాటు వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 31న పదవీ విరమణ చేస్తున్న జనరల్ మేనేజర్ (పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం బి.హనుమంత రావును సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఆయన సంస్థకు చేసిన సేవలను అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో జీఎం (సెక్యూరిటీ, పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ బీఆర్ దీక్షితులు, జీఎం (పర్సనల్) ఈఈ అండ్ సీఎస్ఆర్ కవితా నాయుడు, జీఎం (ఎఫ్అండ్ఏ) ఎం.సుబ్బారావు, కార్పొరేట్ పర్సనల్ డిపార్టుమెంట్ అధికారులు, 11 ఏరియాల పర్సనల్ డిపార్టుమెంట్ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# పలు డివిజన్లలో శానిటేషన్ విజిట్ చేసిన కమిషనర్

కార్పొరేషన్, మే 30, ప్రభాతవార్త:

శానిటేషన్ విజిట్‌లో భాగంగా 4,7,30,35,49,54 డివిజన్లలో పర్యటించి అక్కడ శానిటేషన్ వర్కర్స్‌తో మాట్లాడటం జరిగింది. 49వ డివిజన్‌లో గ్యాంగ్‌వర్క్‌తో అక్కడ కాలువ పనులు శుభ్రపరస్తుండగా ఈరోజు ఎంత దూరం తీస్తారో కనుక్కోవడం జరిగింది. 45 డివిజన్‌లో రోడ్డుమీద చెత్త కనిపిస్తున్నందున సంబంధిత జవాన్‌కు తెలియజేసి శుభ్రపర్చాలని కోరారు. అదే విధంగా 30 డివిజన్‌లో పర్యటించి అక్కడ రోడ్డుపై నీళ్లు ఆగి ఉన్నందున నీరు డ్రైనేజిలోకి వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. పక్కనే ఉన్న కాలోజి నారాయణరావు పార్క్‌ను సందర్శించి పార్కును శుభ్రపరుస్తున్నారా లేదా అనేది చూడడం జరిగింది. అక్కడ పనిచేస్తున్నటువంటి వర్కర్‌తో మాట్లాడుతూ ఇక్కడికి ప్రతిరోజు వాకర్స్ వస్తున్నారా లేదా అనేది కనుక్కోవడం జరిగింది. ఏమైనా ప్రాబ్లం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది. ఆపార్క్‌ను ఎన్నిగంటలకు తీస్తున్నారు సాయంత్రం ఎన్ని గంటలకు మూస్తున్నారు ఆ పార్కులో ఎవరు పనిచేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. పార్కును శుభ్రంగా ఉంచాలని ఆ పార్క్ ఇంచార్జికి చెప్పారు. 35 డివిజన్‌లో పర్యటిస్తూ అక్కడ కాలువ పూడిత



పనులు జెసిపి ద్వారా పూర్తి చేయాలని ఏఎంసికి చెప్పడం జరిగింది. 4,7 డివిజన్లలో దుకాణదారులు చెత్త వేయడం ద్వారా నీరు జమ అవుతుందని జవాన్ తెలియజేడయంతో కమీషనర్ నీరు సాఫిగా పోయేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. వర్షాకాలం వస్తున్నందున అన్ని డివిజన్లలో ఎక్కడైతే కాలువలు పూడుకుపోయినయో ఆ కాలువలు అన్నింటిని త్వరగా జెసిపిలతో కానీ గ్యాంగ్ వర్కర్స్‌ను పెట్టి శుభ్రపర్చి వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని ఏఎంసి ఎస్సైకి



కమీషనర్ చెప్పడం జరిగింది.

# సీఐటీయు జెండా కార్మికులకు అండ

కోదాడ ప్రభాతవార్త:

కార్మికుల కోసం కార్మికుల హక్కుల కోసం నిరంతరం సిఐటియు పోరాటం చేస్తుందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు అన్నారు. పట్టణంలో గురువారం సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిఐటియు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు 54 సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో సిఐటియు కార్మికుల కోసం కర్షకుల కోసం రాజీలేని పోరాట నిర్వహిస్తుందని, లక్షలాదిమంది సంఘటిత అసంఘటితరంగ కార్మికుల ఉద్యోగ ఉపాధి కోసం కనీస వేతనాల కోసం పనిచేస్తుందని వారన్నారు. ఎంతోమంది అమరవీరుల ప్రాణల సాక్షిగా అనేక ప్రభుత్వాలపైన కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక చట్టాలను రద్దు చేసిందని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ కార్మికుల కుటుంబాలను వీధిల పాలు చేసిందన్నారు. నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో



రూ.15వేలు వేస్తానని వాగ్దానం ఇచ్చి నేటికీ అమలు చేయలేకపోయిందని, ఇట్లాంటి ప్రభుత్వాలపైన కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రాష్ట్రంలో కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలని వారన్నారు. కార్మికుల కోసం దేశవ్యాప్తంగా సిఐటియు కార్మిక ఉద్యమాలు నిర్వహిస్తుందని సిఐటియు జెండా కార్మికులకు అండా అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం లింగయ్య, గడ్డమీద శ్రీను, వెంకన్న, సైదులు, లింగమూర్తి, ప్రసాదు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సబ్సిడీపై జీలుగా పచ్చిరొట్ట విత్తనాలు



కోదాడ ప్రభాతవార్త:

రైతులకు అందుబాటులో సబ్సిడీపై జీలుగ పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు మార్తి రాజగోపాల్ రావు తెలిపారు. గురువారం పట్టణంలోని పిఏసిఎస్ కార్యాయలంలో రైతులకు ఆయన సబ్సిడీపై విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వానాకాలం సీజన్‌కి రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట జీలుగ విత్తనాలు కోదాడ, కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలలో అందుబాటలో ఉన్నాయన్నారు. కావున జీలుగు విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్, ఆధార్ కార్డు జిరాక్సుతో ఏఈఓను సంప్రదించి పర్మిట్ స్లిప్ తీసుకొని సొసైటీలో విత్తనాలు తీసుకోవాలని ఆయన సూచించారు. 30 కేజీల బస్తా పూర్తి ధర 2790 అని, ప్రభుత్వ సబ్సిడీ 1674లు పోను రైతు చెల్లించాల్సిన ధర రూ.1116 అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ అధికారి పాలెం రజనీ, సొసైటీ సీఈఓలు వెంకటేశ్వర్లు, జాని మియా, రైతులు బొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డ్రైవర్ల జిల్లా అధ్యక్షులుగా తేజావత్ పంతులు

కార్పొరేషన్, మే 30, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎండి.అబ్దుల్ హాకీం విదేశి పర్యటన సందర్భంగా ఖతర్‌లో వాళ్ల చిన్నకుమారుడు వద్దకు వెళ్లుచున్న సందర్భంగా తేజావత్ పంతులు అధ్యక్షులుగా పూర్తి బాద్యతలు అప్పగించి వెళ్లుచున్నారు. పంతులు గారు గతంలో సకలజనుల సమ్మె కాలంలో జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర ఆసోసియేట్ అధ్యక్షులుగా పనిచేసిన అనుభవము ఉన్నది కావున రాష్ట్ర నాయకులు, ఖమ్మం జిల్లా సభ్యులు గమనించి వారికి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. సభ్యులకు ఎటువంటి సమస్యనైనా పంతులు ద్వారా పరిష్కరించుకోగలరని వారు కోరారు.

## "చేయి కోసుకున్నాడా... హత్య చేశారా"

క్రైం ఖమ్మం, మే 30, ప్రభాతవార్త:



మద్యం మత్తులో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఖమ్మం నగరంలోని కమాన్‌బజార్‌లో ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. రాజస్థాన్‌కు చెందిన అమిత్‌కుమార్ ఆరు నెలలుగా నగరంలో నివసిస్తున్నాడు. తాను నివసిస్తున్న ఇంట్లోనే చేయి కట్ చేసుకొని మృతి చెందిన సందర్భంలో అతను మద్యం సేవించినట్లు బంధువులు అనుమానిస్తున్నారు. సంఘటన పరిశీలిస్తే మృతుడే చేయి కోసుకున్నాడా లేక ఎవరైనా హత్య చేశారా అన్న కోణంలో పోలీసులు ధర్యాప్తు చేస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెన్షనర్స్ భవన్‌లో సామూహిక జన్మదిన వేడుకలు

కోదాడ ప్రభాతవార్త:



విశ్రాంత ఉద్యోగులు ఇంటి వద్ద ఉండి ఒంటరిగా గడప వద్దని సంఘ కార్యాలయంలో సభ్యులందరితో ఆనందంగా ఆట, పాటలతో గడపాలని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని సంఘ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మే నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ముందుగా అందరితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒంటరిగా బాధపడుతూ దిగాలుగా ఉంటే అనేక వ్యాధులు చుట్టుముట్టి వృద్ధాప్యంలో వేధిస్తాయని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సంఘ కార్యాలయానికి వచ్చి ఇక్కడ జరిగే సంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటపాటలల్లో పాల్గొనడం వలనల బాధలన్నీ మరిచిపోయి తోటి వారితో సంతోషంగా ఉంటే వ్యాధులు దరి చేరకుండా ఆయుష్షు మరింత పెరుగుతుందన్నారు. అనంతరం చైర్ పర్సన్ సామినేని ప్రమీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, లక్ష్మీ నరసయ్య, బొల్లు రాంబాబు, వెంకటేశ్వరరావు, పొట్ట జగన్మోహన్ రావు, గడ్డం లక్ష్మీనరసయ్య, విద్యాసాగర్, అమృతా రెడ్డి పాల్గొన్నారు.